నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
సోమవారం
24-6-2024
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



వైభవంగా మోదకొండమ్మ జాతర

అనకాపల్లి, జూన్ 23, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం లోని మార్టూరు గ్రామంలో ఆదివారం గ్రామదేవత మోదకొండమ్మ అమ్మవా రి జాతర అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా అన కాపల్లి మండల మాజీ జెడ్పీటీసీ స భ్యురాలు పోల్నాటి లక్ష్మీ అప్పారావు దంపతులు అమ్మవారిని దర్శించి మొ క్కులు తీర్చుకున్నారు. వేకువజా ము నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పసుపు, కుంకు మలు సమర్పించుకున్నారు. అనంతరం పలు సాంప్రదాయ కార్యక్రమా లు, మేళతాళాలు నడుమ అమ్మవారి జాతర కడురమ్య ముగా ఉత్సవ కమిటి సభ్యులు నిర్వహించారు.

మండిపోతున్న కూరగాయల ధరలు

ఎండిపోతున్న సామాన్యుడు

నరసన్నపేట, జూన్ 23, మేజర్న్యూస్: మండుతున్న ఎండలు, మండిపోతున్న కూరగాయల ధరలు ఎండల వల్ల మాడిపోతున్న సామాన్య మానవుడు మండిపోతున్న కూరగాయల ధరలు చూసి ఎండిపోతున్నాడు. అన్ని రకాల కూరగాయలు వంద మార్కు వైపు పరిగెడుతున్నాయి. ఏమి కొనేది ఏమి తినేది అంటూ సామాన్యమైన మధ్యతరగతి పేద కుటుంబాలు ఆకాశం వైపు బేల చూపులు చూస్తున్నాయి. ధరల పెరుగుదలను ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. పెరిగిన ధర ?10 అయితే వ్యాపారులు పెంచిన ధర50 రూపాయలు అవుతుంది.పేట మార్కెట్లో ధరలు ఇష్టరీతి పెంచుకుంటూ పోతున్నారు. ధరల పెరుగుదలలో గాని వస్తు నాణ్యతలో గాని వస్తువు తూకములో గాని ఎటువంటి నియంత్రణ లేకపోవడం. మార్కెట్లో తాము చెప్పిందే రేటు అన్నట్లు వర్తకులు వ్యవహరిస్తూ ఉన్నారు.ఏ ఒక్క అమ్మకం దారుడు దగ్గర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ధరల పట్టి కానరాదు. వస్తు నాణ్యతను చూపించే కొలమానము కానరాదు. వినియోగదారుడు కొనే వస్తువుకు చెల్లించే ధరకు మధ్య పోలిక అస్సలు ఉండడం లేదు.సామాన్య మధ్య ప్రజలు ఆఫ సోఫాలు పడుతున్నా తూనికలు కొలతల శాఖ అధికారులు మాత్రం ఎక్కడ తనిఖీలు నిర్వహించడం కానీ మార్కెట్ అమ్మకాలు కొనుగోలులో జరిగే మోసాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదనేది వాస్తవం. ప్రజలు మాత్రం అధిక ఇబ్బందులకు గురవుతున్నారు. తాము చెల్లించే డబ్బుకు పొందే ప్రయోజనానికి మధ్య భారీ వ్యత్యాసం ఉంది. మరి సామాన్యుడు ఎండిపోక మరేం అవుతాడు.

24న జోన్-2 పరిధిలో
తాగునీటి సరఫరాకు అంతరాయం
జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, జూన్ 23, మేజర్న్యూస్: జీవీఎం సీ జోన్ -2 పరిధిలో తాగునీటి సరఫ రాకు ఈ నెల 24న అంతరాయం ఏర్పడనుం దని కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఓ ప్రకటనలో తెలిపారు. బోని గ్రామ సమీపంలోని గోస్తనీ హెడ్ వాటర్ వర్క్స్ 700 ఎంఎం డీఐ పైప్‌లైన్ వద్ద లీకులేర్పడినందు వల్ల మరమ్మతులు చేయించాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో జీవీఎంసీ 7, 8వ వార్డులోని పలు ప్రాంతాలకు సోమవారం తాగు నీటి సరఫరాలో అంతరాయమేర్పడుతుందని, ప్రజలు సహకరించాలన్నారు.

ఇవిగో ఆ ప్రాంతాలు

జీవీఎంసీ 7, 8వ వార్డుల పరిధిలో మిథిలాపురి వుడా కాలనీ, పాత మధురవాడ, ఎన్‌జీవో కాలనీ, ముస్లిం కాలనీ, అశోక్ నగర్, తులసి నగర్, హెచ్‌పీసీఎల్ లే అవుట్, లక్ష్మి వాని పాలెం, రేవల్ల పాలెం, బక్కన్న పాలెం, దుర్గా నగర్, చంద్రంపాలెం ప్రాంతాలో సరఫరా ఉండదన్నారు. ప్రత్యామ్నాయంగా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ట్యాంకర్ల ద్వారా సంబంధిత ప్రాంతాలకు మంచి నీటిని సరఫరా చేస్తుందని కమిషనర్ తన ప్రకటనలో తెలిపారు.

నర్సీపట్నంలో ఐదు తులాల బంగారం చోరీ
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పట్టణ పోలీసులు



2 లో

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తాం..
వాటిని మేమే తిరిగి అమ్ముతాం!
- వార్డు ముఖ్య నాయకుడి అండ? -తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఎక్కడ?-వార్డు ముఖ్య నాయకుడు బినామీ భూ కబ్జాదారుడా?

గాజువాక, జూన్ 23, మేజర్న్యూస్: అధికార పక్షమా, ప్రతిపక్షంలో ఉన్నాము కాదు వార్డులోనీ ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నా కబ్జాలు చేసి వాటిని తిరిగి ప్రజలకు అమ్ముతుండడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. వార్డులోని ప్రభుత్వ భూములు కనపడితే చాలు కబ్జాదారులు ఆ స్థలాలు మావే అని పత్రాలు సృష్టించుకుని తిరిగి ప్రజలకు అమ్మడంతో ప్రభుత్వ భూములు కాపాడవలసిన తాసిల్దార్ కార్యాలయం అధికారులు ఎక్కడా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోనికి వెళ్తే జీవీఎంసీ 76 వార్డు నడుపూరు బర్మా కాలనీ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, స్టీల్ ప్లాంట్ భూములు భూ కబ్జాదారులు కబ్జా చేస్తున్నప్పటికీ ఇటు రెవెన్యూ, స్టీల్ ప్లాంట్

మిగతా 2లో

జగన్ రెడ్డి ధన దాహానికీ, ప్యాలెస్‌ల పిచ్చికి అంతం లేదా?
-ప్రతి జిల్లాలో పార్టీ ఆఫీస్ పేరిట అక్రమ కట్టడాలు -స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి

సాలూరు, జూన్ 23, మేజర్న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధన దాహానికి అలాగే ప్యాలెస్ ల పిచ్చికి అంతం లేదా అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ కట్టడాలు నిర్మాణాలు చేపట్టినట్లయితే తక్షణమే కూల్చివేయాలని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి జగన్ హన్ రెడ్డి చెప్పారని, నేడు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నేత కాకపోయినా జగన్ కోరుకునే విధంగా ప్రస్తుత టిడిపి ప్రభుత్వం మరియు కోర్టులు

వారి యొక్క కోర్కెలను తీర్చడం జరుగుతుందని అన్నారు. అనుమతులు లేకుండా భవనాలను నిర్మించి సొంత స్థలం కూడా లేకుండా కబ్జాలు చేసి భవనాలను నిర్మించినట్లయితే న్యాయస్థానము ఎన్నడు కూడా ఉపేక్షించదు, ప్రభుత్వం కూడా ఊరుకోదని అన్నారు. కోర్టు నోటీసు లు మంజూరు చేసిన తర్వాతే అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలను కూల్చడం జరుగుతుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పార్టీ కార్యాలయాలను మరియు సొంత భవనాలను నిర్మాణం చేపడితే రాష్ట్ర ప్రభుత్వం, కోర్టులు ఊరుకోవాలా అనీ ప్రశ్నించారు. వైసీపీ

ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అక్రమ కట్టడాలు రాష్ట్రంలో ఎక్కడైనా జరిగినట్లయితే తక్షణమే కూర దోస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఈనాడు ఎందుకు లబోదిబో మంటున్నారు అర్థం కావడం లేదని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో 26 జిల్లాలలో వైసీపీ ప్రభుత్వం సొంతంగా స్థలాలు కొని పార్టీ ఆఫీసులను నిర్మాణం చేపడుతున్నారా చేపట్టినవన్నీ స్థలాలను కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టినవే కదా అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రం నీ అడ్డా కాదు జాగీర కాదు నీ వైసీపీ పార్టీ కార్యాలయాల కోసం 26 జిల్లాలలో 43 ఎకరాలను వెయ్యి రూపాయల నామమాత్రపు లీజుకు తీసుకొని అధికారంలో ఉన్నామని కేటాయించుకున్నామని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల నుంచి దోచుకున్న 500 కోట్ల రూపాయలతో సొంతంగా అనుభవించడం కోసం ప్యాలెసు లు నిర్మాణాలు చేపడుతున్నావని, నీ ఒక్కడే భూదాహం కోసం స్థలాలు కబ్జా చేసి కోట్లకు పైగా విలువైన నీవు విలాసవంతమైన ప్యాలస్ లు నిర్మాణాలు చేసుకున్నావని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏమిటి ఈ ప్యాలెస్ ల పిచ్చి? నీ దాన దాహం చూసే ప్రజలు మిమ్మల్ని మీ పార్టీ వాళ్ళని ఇంటికి పంపించడం జరిగిందని తెలిపారు. 151 సీట్లు నుండి 11 సీట్లు దిగజరిన ఇంకా బుద్ధి రాలేదా? ఇష్టానుసారంగా మీరు మీ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు వ్యవహరించడం, ప్రజల పట్ల బూతులు మాట్లాడడం ఇకనైనా ఆపండి... బుద్ధి తెచ్చుకోండి అని ఆమె అన్నారు.

నేడు అన్ని ప్రభుత్వ కేంద్రాల్లో మీ-కోసం
కలెక్టరేట్, జీవీఎంసీ సహా పలు చోట్ల గ్రీవెన్స్

విశాఖపట్నం, జూన్ 23, మేజర్న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని కూటమి కొత్త ప్రభుత్వం 'పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సెల్ సిస్టమ్' (పీజీఆర్ఎస్-మీకోసం) పేరిట నిర్వహించనుంది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కొత్తగా ఈ సోమవారం నిర్వహించనున్న మీ-కోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోనుం దంటున్నారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు జీవీఎంసీ, ఈపీడీసీఎల్, పోలీస్ కమిషనరేట్ వంటి చోట్ల ఉదయం 10గంటలకు కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించ నున్నట్టు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉంటే ఈ నెల 24వ తేదీ నుంచి జీవీఎంసీలోని అన్ని జోన్ల పరిధిలోనూ గ్రీవెన్స్ నిర్వహించనున్నట్టు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తెలిపారు. పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళికా విభాగం, మొక్కల విభాగం, రెవెన్యూ, యూసీడీ, ఇంజినీరింగ్ తదితర విభాగాలకు సంబంధించి ప్రజలు తమ సమస్యల్ని పరిష్కరించుకోవచ్చన్నారు.

'గ్రేటర్' టౌన్ ప్లానింగ్ అండతో..
అక్రమ నిర్మాణాలకు 'సున్నం'తో మేకాప్..!

శంఖువానిపాలెం పార్కు పక్కరోడ్డులో డోర్ నెం.: 49-46-27 సమీపంలో అక్రమంగా భవన నిర్మాణం

-నిర్మాణంలో వుండగానే భవనాలకు రంగులు
-జోన్-3లో ఎటుచూసినా అక్రమ నిర్మాణాలే
-అక్కయ్యపాలెం సమీపంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు!
-అధికారుల అవినీతి మత్తులో ఇటువంటి లీలలెన్నో!

మహారాణి పార్లర్ ఎదుట నిర్మించిన అక్రమ నిర్మాణం

(మేజర్న్యూస్-విశాఖపట్నం)

జీవీఎంసీలో అక్రమ భవన నిర్మాణాలు జోరు పెరిగింది. జోన్-3లో ఈ జోరు మరింత పెరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ పక్క తెర మాటున అక్రమ నిర్మాణాలు... మరోపక్క నిర్మాణంలో వుండగానే రంగులతో మేకాప్ చేసేయడంతో కనిపిస్తోంది. టౌన్ ప్లానింగ్ యంత్రాంగం అండ దండలతో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నా.. ఉన్నత యంత్రాంగం ఇక్కడ కన్నెత్తికూడా చూడడం లేదు. ఎటువంటి అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా... భవన నిర్మాణదారులు అందించే అవినీతి సొమ్ములతో టౌన్ ప్లానింగ్‌లో కొందరు జోనల్ అధికారు లు బాగానే ఎంజాయ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోపక్క రాజకీయ నేతల వత్తిడితో ఈ నిర్మాణాలు జరుగుతు న్నాయని కొత్త భాష్యం చెప్పడం టౌన్‌ప్లానింగ్‌లోని కొందరికి పరిపాట గా మారిపోయింది. 'మామూళ్లు' మత్తులో జోగుతున్న సిబ్బంది అనధికార కట్టడాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణ లు వినిపిస్తున్నాయి. 'దోచుకు న్నోడికి దోచుకున్నంత' అన్న చందంగా 'గ్రేటర్' జోన్-3లో కనిపిస్తోంది. ఇక్కడ సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి అనుమతుల మాటున అడ్డగోలు నిర్మాణాలకు పచ్చజెండా ఊపుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అందరికీ వాటాలు ఇస్తున్నామనే ధీమాతో టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు.. అక్రమ నిర్మాణాలకు పక్కా ప్లాన్ వేస్తున్నారు. అడ్డదారిలో అనుమతులు ఇచ్చేస్తున్నారనే వాదన కూడా లేకపోలేదు. జోన్-3 పరిధిలో

మిగతా 2లో

శంఖువానిపాలెం పార్కు సమీపంలో అక్రమ భవన నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలకు 'సున్నం'తో మేకప్

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే ఆరోపణలున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శలు లేకపోలేదు.

అక్కయ్యపాలెంలో అక్రమ నిర్మాణాలెన్నో..!

'గ్రేటర్' జోన్-3 పరిధిలోని అక్కయ్యపాలెం పరిధి డబుల్‌రోడ్ సమీపంలోని మహారాణి పార్లర్ ఎదుట ప్రాంతం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. ఈ పార్లర్ ఎదుట వున్న ప్రాంతంలో సుమారు 200 అడుగుల ప్రాంతంలోనే అక్రమ భవన నిర్మాణాల జోరు కనిపిస్తోంది. సుమారు ఆరు భవనాల్లో అక్రమ అంతస్తులను నిర్మించి.... అవి కనిపించకుండా, పాత భవనాలు అనే విధంగా నమ్మించేందుకు ఆ భవనాలకు రంగులు(సున్నాలు) సైతం వేసేసినా... టౌన్‌ప్లానింగ్ అధికారులు కన్నెత్తికూడా చూడలేదు. అసలు సున్నం వేసే 'ప్లాన్' మంత్రాన్ని సైతం టౌన్ ప్లానింగ్ సిబ్బందే ఆ బిల్డర్లకు చెప్పారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోపక్క తెరచాటును నిర్మాణాలు సాగిస్తున్నా... 'మామ్మూళ్ళ' మత్తులో వున్న అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదనే వాదన వినిపిస్తోంది. అక్కయ్యపాలెం, మహారాణి పార్లర్ ఎదుట రెండు భవనాలతో పాటు అదే సమీపంలో వున్న శంఖువానిపాలెం పార్కు పక్కన రెండు భవనాలకు అక్రమంగా నిర్మించి రంగులు వేసేసారు. అదే ప్రాంతంలో డోర్ నెం:49-46-27 సమీపంలో నిర్మాణంలో వున్న భవనంలో అదనపు అంతస్తుల నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేసేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో.. ఈ నిర్మాణాల జోరును ఏ విధంగా నియంత్రిస్తారనేది కాలం సమాధానం చెప్పాలి మరి.

కేపీ అగ్రహారంలో చేగువేరా ఫౌండేషన్ వారా
ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

బుచ్చయ్యపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: మండలంలో కేపీ అగ్రహారం గ్రామంలో స్థానిక ఎం.పీ.యు.పి స్కూల్ దగ్గర చేగువేరా ఫౌండేషన్ వారి మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న యువకులు అందరూ పాల్గొని రక్త దానం చేశారు. కేపీ అగ్రహారం గ్రామమే కాకుండా పక్కన ఉన్న కొండ పాలెం గ్రామంలో ఉన్న వారందరూ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కేపీ అగ్రహారం వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు మరియు మండల ఎంపీటీసీలు ఫోరం అధ్యక్షుడు దేవర అప్పారావు, స్థానిక సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, కొండ పాలెం సర్పంచ్ ముచ్చకర్ల వెంకట స్వామి నాయుడు, కేపీ అగ్రహారం అడ్డూరు శ్రీను, టిడిపి యువ నాయకుడు దేవర భూలీ నాయుడు, సుంకర శ్రీను, తూరుబిల్లి నూకరాజు. అద్దిపిల్లి గోవిందు. వార్డ్ నంబరు గంగారపు రమణ అప్పారావు. తూర్పుల్లి శ్రీను. తూర్పుల్లి సత్తిబాబు. తదితరులు పాల్గొన్నారు. దేవర అప్పారావు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి వ్యక్తికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

ఒక్క సంఘటనతో చంద్రబాబుకి జగన్‌కి ఉన్న తేడా తేటతెల్లమయింది
: టిడిపి మహిళలు

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: ఒక్క సంఘటనతో చంద్రబాబుకి జగన్‌కి ఉన్న తేడా తేటతెల్లమయింది అని టిడిపి మహిళలు అన్నారు ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈతల భాగ సుజాత దక్షిణ నియోజకవర్గంలో చిత్రాలు కేదారి లక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి గణగళ్ళ సత్య ఉత్తర నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు తోట శ్రీదేవి లు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ఒక బాధితురాలు ఆత్మా చారానికి గురయి, హత్య జరగడం దురదృష్టం. సంఘటన జరిగిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు.హోం మంత్రి అనిత కు ఆదేశాలు ఇవ్వడం తో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన, ప్రభుత్వం తరుపున 10లక్షలు అందించారు. గత ప్రభుత్వంలో ఘటనలు జరిగినప్పుడు అప్పటి వైసిపి ప్రభుత్వం,జగన్మోహన్ రెడ్డి, మాజీ హోం మంత్రి తానేటి వనిత లు స్పందించిన పాపన్న పోలేదు . ఈ ఒక్క సంఘటన చాలు చంద్రబాబుకి జగన్ కి ఉన్న తేడా అని పేర్కొన్నారు. మాది ప్రజా ప్రభుత్వం ప్రజా పక్షనా నిలిచే ప్రభుత్వం. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన అండగా నిలిచే పాలన టిడిపి ప్రభుత్వం అని చంద్రబాబు నిరూపించారు అని తెలిపారు హోం మంత్రి అనిత కు ,స్పీకర్ గా అయ్యన్న పాత్రుడు కు అవకాశం ఇవ్వడం ఆనందదాయకం. చంద్రబాబు కక్ష సాధింపు పాలన ఉండదు.ప్రజా సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. ప్రతి జిల్లా ఒకో వైసిపి పార్టీ ఆఫీసులో కట్టుకున్నారు. ప్రజా ధనం దుర్వినియోగం చేశారు .సరైన అనుమతులు కూడా లేకుండా భవనాలు కట్టేశారు పేదవాడికి 48 గజాలు స్థలం

లేదు అన్నారు 480 గజాల బాత్ రూం ఎందుకోజగన్ చెప్పాలి అని డిమాండ్ చేశారు ఉత్తరాంధ్ర లో వెనుకబడిన బలహీనవర్గాల వారికి మంత్రి పదవి ఇవ్వడం హర్షం వైసిపి బుద్ధి మారాలి.నోరు అదుపు లో పెట్టుకోవాలి అని హితవు పలికారు తోటి కార్యకర్త అనిత రాష్ట్ర హోం మంత్రి అవ్వడం ఆనందంగా ఉంది. గత ప్రభుత్వ అరాచకాలు మాట్లాడాలి అంటే ఈ ఐదేళ్ళ సరిపోవు. ఋషి కొండ గుండు కొట్టి ప్యాలస్ కట్టుకున్నారు. ఇప్పుడు మరిన్ని పార్టీ కోసం కట్టిన ప్యాలస్ లు బయట పడుతున్నాయి.వైసిపి కక్ష సాధింపు చేస్తే చంద్రబాబు చాలా ఉదరా స్వభావులు అందుకే జగన్ బొమ్మ ఉన్న పుస్తకాలు పంపిణీ ఆపకూడదు అని ఆదేశాలు ఇచ్చారు అని తెలిపారు సమావేశం లో విశాఖ దక్షిణ నియోజక వర్గ టిడిపి మహిళా కార్యదర్శి శైలజా పాల్గొన్నారు.

వీసీబి 12 శాతం డెవిడెంట్ చెల్లింపు

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు సభ్యులకు 12 శాతం డెవిడెంట్ బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు ప్రకటించారు.ఆదివారం మద్దిలపాలెం సమీపంలో కాకతీయ కల్చరల్ అసోసియేషన్ హాల్లో జరిగిన బ్యాంకు 109 వ వార్షిక మహాజన సభ లో ఆయన ఈ ప్రకటన చేశారు.డివిడెంట్ 12 శాతం చొప్పున 38 కోట్ల 79 లక్షలు రూపాయలు చెల్లించ నున్నట్లు తెలిపారు. బ్యాంకు డైరెక్టర్ మానం ఆంజనేయులు ప్రసంగిస్తూ పేదలు, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా రుణాలు మరింతగా అందజేసే విధంగా బ్యాంకు ఆలోచన చేయాలన్నారు. సమిష్టి కృషి తో బ్యాంకు అంచలం చెలు గా ఎదుగుతుందన్నారు. పాలకవర్గం కృషి తో భవిష్యత్‌లో మరింతగా బ్యాంకు అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.బ్యాంకు అభివృద్ధికి సుదీర్ఘ సేవలు అందించిన మానం ఆంజనేయులు రాజీనామా ను ఈ సభ లో ఆమోదించారు.బ్యాంకు డైరెక్టర్ జే.వి. సత్యనారాయణ మూర్తి ప్రవేశపెట్టిన సంప్రదింపుల కమిటీల ఎన్నిక పై తీర్మానాన్ని ఆమోదించారు. జేవీఎస్ఎన్ మాట్లాడుతూ బ్యాంకు బైలా నిబంధనలలోని 37(ఏ) లోని నియమాల ప్రకారం బ్రాంచిల సర్వసభ్య సమావేశాలలో సంప్రదింపుల కమిటీ ఎన్నిక జరుపుకుంటున్నామని తెలిపారు. సభ్యులకు, మేనేజర్ల కు మధ్య సంప్రదింపుల కమిటీలు పనిచేస్తాయన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సంప్రదింపుల కమిటీలు సమావేశమవుతాయన్నారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి

ఏర్పాటయ్యే ఈ సంప్రదింపుల కమిటీల్లో ప్రస్తుతం ఉన్న బ్యాంకు బ్రాంచిలలో 430 మంది సభ్యులు అవుతున్నారని తెలిపారు. బ్యాంకు డైరెక్టర్ సి. కృష్ణమోహన్ రావు అనుబంధ సంస్థ ఏర్పాటుపై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ అనుబంధ సంస్థను ఏర్పాటు చేయడం ద్వారా మన సంక్షేమ పథకాలన్నింటినీ ఆ సంస్థ ద్వారా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు.ఈ విషయం పై బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొని ఎటువంటి ఆటంకాలు లేకపోతే అమలు చేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన 51బ్రాంచి ల మేనేజర్లు, ప్రతినిధులు మాట్లాడి బ్యాంకు అభివృద్ధి కోసం తమ అభిప్రాయాలను తెలియజేసారు. ఖాతాదారులకు మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఋణ సదుపా యాలు, ఆధునిక సేవల గురించి చర్చించారు. చార్టెర్డ్ అకౌంటెంట్, డైరెక్టర్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రుణాల సాంకేతిక రద్దు పై వివరణ ఇచ్చారు. 179 మొండి ఖాతాలను సాంకేతికంగా రద్దు చేసిన రుణ ఖాతాలుగా వర్గీకరించేందుకు పాలకవర్గం నిర్ణయిం చిందన్నారు. తద్వారా మొండిబాకీలు (ఎన్పీఏ) సంఖ్య రీత్యా బాగా తగ్గుతుందన్నారు.ఆ ఖాతాలన న్నింటికీ ఇప్పటికే వంద శాతం కేటాయింపులు చేసి ఉన్నట్లు పేర్కొన్నారు. పైగా వాటిలోని అత్యధిక ఖాతా లు న్యాయపరమైన చర్యలు తీసుకున్నవేనని తెలిపా రు. ఇది పూర్తిగా సాంకేతికపరమైన చర్య మాత్రమే నని పేర్కొన్నారు.

సమావేశం లో మరికొన్ని తీర్మానా లు ప్రవేశ పెట్టి ఆమోదించారు. సమావేశంలో సీనియ ర్ వైస్ చైర్మన్ గుడివాడ భాస్కరరావు, డైరెక్టర్లు ఎస్. నాగభూషణ చౌదరి,ఏజే స్టాలిన్, ఎన్. కామరాజు, కే. భవాని, జి. జనార్ధనరా వు, సిహెచ్. ఆదినారాయణ శాస్త్రి, ఎస్. జానకి రామచంద్రరాజు, వెంకట రమణ రావు, కే. ప్రసాదరావు, పార్వతీదేవి, కోటేశ్వరరావు, నారాయణ స్వామి, రామకృష్ణారావు, బాబూరావు సిఈఓ పి.వి. నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బయోలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం
శ్రీకాకుళం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

శ్రీకాకుళం, జూన్ 22, మేజర్‌న్యూస్: ఆదివారం శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఆంధ్రప్రదేశ్ బయలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం శ్రీకాకుళం జిల్లా సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు కవిటి కుమార్ అధ్యక్షతన జరిగింది జీవ శాస్త్ర బోధన ప్రక్రియలు మరింతగా అభివృద్ధి చేసేందుకు, విద్యార్థులను శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండేలా తీర్చిదిద్దేందుకు, విద్యార్థులు బయలాజికల్ సైన్సెస్ లో సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండి, భవిష్యత్తులో నీట్ మరియు ఇతర కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్ లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు సిలబస్ ఉండే విధంగా ప్రభుత్వానికి నివేదించేందుకు నిర్ణయించింది ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు విద్యావేత్తలతో సెమినార్లు వర్క్ షాప్ లు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది ఏపీ బీఎస్ టి ఎఫ్ శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గం: గౌరవ సలహాదారు ఎన్ కుమార్ స్వామి, సలహాదారు ఎస్ ఉమామహేశ్వరి, గౌరవ అధ్యక్షులు కవిటి కుమార్‌లి అధ్యక్షులు పుట్టా ఉదయ్ కుమార్ ,ఉపాధ్యక్షులు గగనకుమారి, ప్రధాన కార్యదర్శి పూజారి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి ఎం కవిత, కోశాధికారి వి త్రివిక్రమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రమోద్ కుమార్ పాడి, గొంటి గిరిధర్ లను, అకడమిక్ కోఆర్డినేటర్ గా జి మోషే టెక్నికల్ కోఆర్డినేటర్ డి మురళి ,లాజిస్టిక్ కోఆర్డినేటర్ గా ఐ రేవతి లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి నల్ల కుమారస్వామి,

ఏపీ బి ఎస్ టి ఎఫ్ రాష్ట్ర నాయకుడు ప్రమోద్ కుమార్ పాడి,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ, ఏపీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏపీ బీఎస్ టిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే కుమార్ ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుట్టా ఉదయ్ కుమార్, పూజారి గోవింద రావు లు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ,అన్ని స్కూల్ కాంప్లెక్స్ లోను కమిటీలను నిర్మాణం చేసి ఏపీ బిఎస్ టిఎఫ్ ను విస్తరింపచేయడానికి నిర్ణయించామని తెలిపారు

ఆశ్రమ పాఠశాలలో
సందేశాత్మక చిత్ర ప్రదర్శన

పాడేరు, జూన్ 23, మేజర్‌న్యూస్: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే చిత్ర ప్రదర్శనలు చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు చెక్ దే ఇండియా చిత్రాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన సినిమాలు ప్రదర్శించాలని పిఓ సూచించారు. క్రీడా పరమైన చిత్రాలు, దేశభక్తిని తెలియజేసే చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఆదివారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పల్స్ ఛత్ర ప్రదర్శనలు చేశారు.

ఎమర్జింగ్ ఎడ్యుకేషన్ హీరోగా
'గురుస్థానం' ఖాన్

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: గురుస్థానం స్కూల్ యాజమాన్యం ప్రతిష్టాత్మక ఓ అవార్డును అందుకుంది. గీతం యూనివర్సిటీలోని శివాజీ ఆడిటోరియంలో ఎడ్యుకేషన్ గ్రోత్ నెట్‌వర్క్ అనే సంస్థ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్ ఎస్.ఖాన్ 'ఎమర్జింగ్ ఎడ్యుకేషన్ హీరో'గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఖాన్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తమ ఉనికిని, నెట్‌వర్క్‌ను కలిగి ఉన్న ఈజీయన్ గ్రూప్ నుంచి ఇటువంటి ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ రావు, గీతం యూనివర్సిటీ సీఎంవో, గురుస్థానం సంస్థ ఈడీ నిషా.కెతో పాటు నగరానికి చెందిన ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన
శ్రీ విశ్వేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలు

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 17 నుండి 23వ తేదీ వరకు జరిగిన శ్రీ విశ్వేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా ఆదివారం దేవస్థానంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ అన్నదానంలో పాల్గొన్నట్లు ఆలయ మేనేజర్ మేనేజర్ అడపా దేవుళ్ళు తెలియజేశారు.శ్రీ విశ్వేశ్వర స్వామి వారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయని తెలిపారు.

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి డిమాండ్

పరవాడ, జూన్ 23, మేజర్‌న్యూస్: పరీక్షా ప్రశ్నాపత్రాల లీకులతో విద్యావ్యవస్థకు ప్రమాదమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు.నీట్, నెట్ అక్రమాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రిగా కొనసాగే నైతిక అర్హత ధర్మేంద్ర ప్రదాన్ కోల్పోయారని, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. నీట్ నిర్వహణలో ఘోర వైఫల్యానికి కారణమైన ఎన్‌టిఎను రద్దు చేయాలని కోరారు. నీట్‌లో అవకతవకలు, యుజిసి నెట్ 2024 రద్దు భావితరంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కుంభ కోణాలను నిరసిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు చేపట్టిన ఆందోళనకు ఆయన సంఘీ భావం తెలి యజేశారు.ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈ పరీక్షలు రాసిన విద్యార్థులకు తాము సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) విఫలమైందన్నారు. ఎన్నో ఆశలతో ఏళ్ల తరబడి కష్టపడి చదివితే వారి భవిష్యత్ లీకులతో నాశనమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యమా.. లేక మరే కారణం ఉన్నా సమగ్ర విచారణ జరపాలని గని శెట్టి డిమాండ్ చేశారు.లీకులకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్న బిజెపి విధానాలు మార్చుకోవాలి అన్నారు.

భారీ వినాయకుని ప్రతిష్టకు ముహూర్తపురాట పూజ

గాజువాక, జూన్ 23, మేజర్‌న్యూస్: వరసిద్ధి వినాయకుని భారీ విగ్రహ ప్రతిష్టకు ముహూర్తపు రాట పూజ కార్యక్రమం ఎస్ వి ఎంటర్టైన్మెంట్స్ ఆర్గనైజర్లు ఆదివారం నాడు నిర్వహించారు. వరసిద్ధి వినాయక పూజ మహోత్సవంలో భాగంగా ఎస్.వి ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవ పురస్కరించుకొని గాజువాక లంకా వారి మైదానంలో భారీ గణనాధుని విగ్రహ ఏర్పాటుకు ఆదివారం తెల్లవారుజామున 4:32 నిమిషాలకు స్వామి వారికీ మొదటి కర్ర పూజ చేశారు. ఎస్.వి ఎంటర్టైన్మెంట్స్ ఆర్గనైజర్స్ కోసిరెడ్డి గణేష్ కుమార్ , కోసిరెడ్డి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో వేదపండితులు వేదమంత్రాలతో స్వామి వారి మొదటి కర్ర పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎంటర్టైన్మెంట్స్ ఆర్గనైజర్లు మాట్లాడుతూ గణనాధిని ఆశీస్సులతో ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని గాజువాక లంకా గ్రౌండ్లో భారీ గణనాథుని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముహూర్తపురాట నుంచి గణనాధుని విగ్రహం శిల్పకార్లుచే చెక్కిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ వి ఎంటర్టైన్మెంట్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తాం..
వాటిని మేమే తిరిగి అమ్ముతాం!

(మొదటి పేజీ తరువాయి)

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. వార్డులోని ముఖ్య నాయకుడు బినామీలు ఈ భూ కబ్జాలకు ముఖ్య పాత్ర పోషిస్తున్నాడని వాదనలు గట్టిగానే వినిపిస్తున్నాయి. అసలు ప్రభుత్వ భూములను కబ్జా చేయడమే కాకుండా అవి తమ సొంత ఆస్తిగా చెప్పుకుంటూ తిరిగి లక్షలాది రూపాయలకు అమ్ముచున్నారు. ఉదాహరణకు ఒకే వ్యక్తి ప్రభుత్వ భూమిని వార్డు ముఖ్య నాయకుడు అండతో కబ్జా చేసి ఆ భూములకు తన భార్య పేరు మీదగా పత్రాలను సృష్టించి తిరిగి ఆ భూములను అమ్మడంతో అసలు విషయం బయటకు పొక్కింది . ఒకే వ్యక్తి అన్ని భూములను కబ్జా చేస్తున్నప్పటికీ రెవిన్యూ, ఎస్ డి సి అధికారులు పట్టించుకోకపోవడంపై వార్డు ముఖ్య నాయకుడు పాత్ర ఎంతో ఉందని ప్రజలు అంటున్నారు. ఈ వార్డులో ప్రభుత్వ భూమి కనపడితే చాలు వార్డు ముఖ్య నాయకుడు అండతోనే ముఖ్య నాయకుడు కు బినామీలుగా ఉంటున్న వ్యక్తులు ప్రతిపక్షంలో, అధికారపక్షంలోనూ కబ్జాలు చేస్తూ ఆ భూములను తిరిగి విక్రయించి ముఖ్య నాయకుడుకు వాటా ఆయనకు అందిస్తూ లక్షలాది రూపాయలను అర్జిస్తున్నారు. ఇప్పటివరకు వార్డు ముఖ్య నాయకుడు ప్రభుత్వ భూమి కబ్జాలతో కోట్లాది రూపాయలను అర్జించారని వాదన గట్టిగానే వినిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, రెవిన్యూ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అధికారులు తక్షణమే స్పందించి భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని వార్డులోని పలువురు ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

నర్సీపట్నంలో ఐదు తులాల బంగారం చోరీ

నర్సీపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీలోని 28వ వార్డు అయ్యన్న కాలనీలో ఒక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పట్టపగలు ఐదు తులాల బంగారం చోరీచేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక అయ్యన్న కాలనీకి చెందిన సూరిశెట్టి వెంకటరమణ స్థానిక అబీద్ సెంటర్ లో పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు లాగానే శనివారం ఆయన భార్య భూలక్ష్మితో కలిసి ఇంటికి తాళాలు వేసుకుని వ్యాపారం నిమిత్తం వెళ్లారు. ఇంటి మరమ్మత్తుల నిమిత్తం సామాన్లు తీసుకుని రాత్రి 8 గంటల సమయంలో దంపతులు ఇంటికి చేరుకున్నారు. ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి లోపలకు వెళ్లి చూడగా బీరువా తలుపులు బద్దలు కొట్టి ఉండడం గమనించి బీరువాలో వెతకగా వారు దాచి ఉంచిన ఐదు తులాల బంగారం చోరీ జరిగిందని గుర్తించి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి క్లూస్ టీం రప్పించి ఇంట్లోని సామాగ్రి నిశితంగా పరిశీలించారు. పట్టణ ఎస్ఐ ఉమామహేశ్వరరావు బాధితుల నుంచి వివరాలు సేకరించారు. కేసును పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆశ్రమ పాఠశాలలో
సందేశాత్మక చిత్ర ప్రదర్శన

పాడేరు, జూన్ 23, మేజర్‌న్యూస్: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే చిత్ర ప్రదర్శనలు చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు చెక్ దే ఇండియా చిత్రాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన సినిమాలు ప్రదర్శించాలని పిఓ సూచించారు. క్రీడా పరమైన చిత్రాలు, దేశభక్తిని తెలియజేసే చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. ఆదివారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పల్స్ ఛత్ర ప్రదర్శనలు చేశారు.

వెంగమాంబ సత్రంలో
అన్న ప్రసాదం స్వీకరించిన ఎమ్మెల్యే

నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని వెంగమాంబ అన్న సత్రంలో సామాన్య ప్రజలతోపాటుశ్రీవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీవారు అన్నప్రసాదం ప్రస్తుతం సుఛీ శుభ్రతతో రుచిగా అందించడంఆనందంగా ఉందని,భక్తులు శ్రీవారి ప్రసాదాన్ని తృప్తిగా ఆరగించేందుకు ఇష్టపడుతున్నారని, గత ప్రభుత్వంలోఅన్న ప్రసాద వితరణలో కూడానాణ్యత ప్రమాణాలు లోపించిడం వల్ల భక్తులు ఇబ్బందులకు గురైన సంఘటన అనేకం చూసామనిప్రస్తుత పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని రమణమూర్తి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కళింగ వైశ్య రాష్ట్ర అధ్యక్షులుకు
సన్మానించిన జామి వెంకట్రావు

నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: శ్రీకాకుళంలో నిర్వహించిన రాష్ట్ర కళింగ వైశ్య సంఘ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోయిన గోవిందరాజులను నరసన్నపేట కలింగవైశ్య సంఘం తరపున అభినందించినజామి వెంకట్రావు.కళింగ వైశ్యులకుపెద్దలు బోయిన గోవిందరాజుచేసిన సేవలు అమోఘమైనవని, విలువ కట్టలేనిదని గతంలో మీ నాయకత్వంలోనే కళింగ వైశ్యులను బీసీ లో చేర్చేందుకు కృషి చేసిన

ప్రమాదకరమైన గొయ్యి పూడ్చేదెప్పుడోయ్

నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: నరసన్నపేటలో స్థానిక కంబకాయ జంక్షన్ వద్ద గత నెల రోజులు క్రితం గొయ్యి త్రవి పూడ్చకుండా ఉండడంతో ఏదైనా ప్రమాదం సంభవించవచ్చునని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో నెలరోజుల క్రితం గ్రామపంచాయతీ సిబ్బందిచే తవ్విన గొయ్యి నిర్లక్ష్యంగా విడిచిపెట్టడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు పరిసర ప్రాంతాములో ఒక ప్రైవేట్ కళాశాల విద్యార్థులు నిరంతరము ఈ త్రోవ వెంబడి సంచరిస్తూ ఉండడం, రద్దీ అధికంగా గలిగిన ప్రాంతం కావడంతో ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందో అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గొయ్యను పూడ్చేందుకు గ్రామపంచాయతీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యపై స్పందించిన గ్రామ పంచాయతీ ఈవో సోమవారం గొయ్యి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని, స్థానిక శ్రీదేవిసినిమా ధియేటర్ వెనుక వైపు ఉన్న వీధులకు త్రాగునీటి నందించే పనులు నిర్వహించేందుకు గొయ్యను తీయడం జరిగిందని గత ఎనిమిది సంవత్సరాలుగా ఉన్న సమస్య పరిష్కారం కోసం పనులు నిర్వహించేందుకు చేసే ప్రయత్నంలో భాగంగా గొయ్యి పూడ్చడం ఆలస్యమైందని పని పూర్తికావచ్చినందున సోమవారం సిబ్బందితో పూడ్చే కార్యక్రమాన్ని చేపడతామని ఈవో తెలియజేశారు.

మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణం వేగవంతం చేయండి

దుంబ్రిగుడ, జూన్ 23, మేజర్‌న్యూస్: మండలం కోర్రాయి పంచాయతీ బురిడివలస గ్రామంలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా నిర్మిస్తున్న మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణంను వేగవంతం చేయాలని కొర్రాయి సర్పంచ్ పి కోములు చెప్పారు. ఆదివారం ఆ గ్రామంలో సర్పంచ్ సందర్శించి భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ 60 లక్షలు మంజూరు చేసి నిర్మిస్తున్న అంగన్వాడి సెంటర్, హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హాల్ తొందరగా పూర్తిచేయలన్నారు. లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఉప సర్పంచ్ వి జగన్నాథం ,అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ బురిడీ విక్రమ్ దేవ్, గిరిజన సంఘం మండల నాయకులు వి రామూర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చేయూత డబ్బులు జమ చేయాలి

సీపీఎం డిమాండ్

బొబ్బిలి, జూన్ 23, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ చేయూత డబ్బులు లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలోకి జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ చేయూత డబ్బులు లబ్ధిదారులకు ఇచ్చేందుకు బటన్ నొక్కారని, నేటికి చాలామంది మహిళలకు డబ్బులు జమ కాలేదన్నారు. ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం ఇస్తామంటే ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల అనంతరం వేయాలని కోరిన టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ చేయూత డబ్బులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రకటించినప్పటికి ఆచరణలో పెట్టకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేయూత డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన చేస్తామన్నారు. ఆయనతో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం ఉన్నారు.

పాట్నూరు గ్రామంలో ప్రభుత్వ

భవనాలు పూర్తయ్యే దెపుడు

పద్మనాభం, జూన్ 23, మేజర్‌న్యూస్: మండలంలో పొట్నూరు గ్రామంలో అసంపూ ర్తిగా నిలిచిపోయిన పలు ప్రభుత్వ భవనాలు పూర్తయ్యే దెపుడని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. గత ప్రభుత్వం, అధికా రుల నిర్లక్ష్యం వల్ల సకాలంలో పూర్తి కాకపోవడంతో ఈభవనాల లక్ష్యం నెరవేలేదు. అయితే ఈ అసంపూర్తి భవనాలను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తుందా లేదా అని గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే గత ప్రభుత్వం లక్షలాది రూపాయలతో గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వై.ఎస్ . ఆర్.ఆరోగ్య కేంద్రం నిర్మాణాలను గత మూడు సంవత్సరాల క్రితం చేపట్టింది. నిధులు రాకపోవడం, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సచివాలయం భవనం , రైతు భరోసా కేంద్రం ఎనబై శాతం పూర్తవగా , ఆరోగ్య కేంద్రం మాత్రం పునాది స్థాయిలోనే నిలిచిపోయింది.అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలకులు ఈ అసంపూర్తి భవనాలను పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొస్తారా లేదా అని గ్రామ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదైతేనేమి గ్రామంలో ఉన్న అసంపూర్తి భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి

ఆనందపురం, జూన్ 23, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలములో వేములవలస శివారు ప్రాంతములో బహిరంగంగా పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చెయ్యగా అందులో తొమ్మిది వ్యక్తులను, 52 పేక ముక్కలు, 10,030/- నగదును స్వాధీనపరచుకొని, వారిపై కేసు నమోదు ,చేసిన ఆనందపురం ఇన్స్పెక్టర్ టీ వీ తిరుపతి రావు ఇందులో సంతోష్, శివ మరియు రైటర్ గాంధీ, సిబ్బంది రైడ్ లో పాల్గొన్నారు.

కళింగ వైశ్య సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా బోయిన గోవిందరాజులు

నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కలింగ వైశ్య సంఘ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోయిన గోవిందరాజులు. శ్రీకాకుళం పట్టణంలో కలింగ వైశ్య భవనం లో ఆదివారం ఉదయం మాజీ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కోణార్క్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముందుగా తన రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కోనార్క్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేను అధ్యక్షునిగా ఎన్నికై పదవీకాలం ముగియడంతో తన పదవికి రాజీనామా 4 నెలలు ముందుగానే చేసినట్లు తెలియజేశారు. అయితే గౌరవ పెద్దలు ఎన్నికల అనంతరం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుందామని అంతవరకు సంఘ అధ్యక్షులుగా కొనసాగాలంటే నేటి వరకు కొనసాగానని అన్నారు.అనంతరం ఉత్తరాంధ్ర జిల్లాల వైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులంతా ఏకగ్రీవంగా రాష్ట్ర సంఘం అధ్యక్షునిగా బోయిన గోవిందరాజుల్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ 2014 లో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కళింగ కోమటి కులానికి బిసి జాబితాలో చేర్పించిన ఘనత సాదించుకున్నామని , నేడు ఓబిసి సాధించేవరకు నిద్రపోనని హామీ ఇచ్చారు రాష్ట్ర ఏడుపదుల వయసులో అధ్యక్ష పదవి నాకు భారమేనని అయినప్పటికీ కళింగ కోమటి కులం అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు ఈ



కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయిన రమేష్, కోటబొమ్మాలి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళాసు క్రిష్ణారావు , కోటబొమ్మాలి టిడిపి పట్టణ అధ్యక్షులు కోరాడ గోవిందరావు, కోరాడ హరిగోపాల్ పివి రమణ, కోరాడ రమేష్ టెక్కలి వైశ్య సంఘం అధ్యక్షులు లాడి శ్రీనివాస్ , మాజీ కళింగ కార్పొరేషన్ చైర్మన్ అన్నవరపు సూరిబాబు కోరాడ రాంప్రసాద్ జామి వెంకటరమణ,ఊన్న పెద్దబాబు తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల కళింగ కోమటి అధ్యక్షులు కాధ్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఒలింపిక్ డే రన్

విజయనగరం కలెక్టరేట్, జూన్ 23, మేజర్‌న్యూస్: ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా నగరంలో ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ ఉత్సాహంగా జరిగింది. స్థానిక ఆర్ అండ్ బి జంక్షన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర వరకు రన్ జరిగింది. పెద్దఎత్తున యువత , క్రీడాకారులు పరుగులో పాల్గొన్నారు. పరుగులో పాల్గొన్న వారికి నిర్వాహకులు టీషర్టులు, టోపీలు అందజేశారు. ఒలింపిక్ జ్యోతులను జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు గురాన అయ్యలు వెలిగించి ఒలింపిక్ డే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ క్రీడా కారులలో సమానత్వం కలిగించి, క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశ్యంతో ఒలింపిక్ డే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విజయనగరం జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో ఉండేవిధంగా క్రీడలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల వల్ల దేహదారుఢ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి సి.హెచ్. వేణుగోపాలరావు మాట్లాడుతూ చిన్న తనం నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుండే వివిధ విభాగాల్లో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సాయి దేవమణి, గాయత్రి విద్య సంస్థల ఛైర్మన్ అల్లు నరేంద్ర , ఒలింపిక్ సంఘం సభ్యులు భగవాన్ దాస్, మల్లేశ్వరరావు, రమణ, శ్రీనివాస్, లీల , ఎన్సిసి, స్కేటింగ్, వెయిట్ లెఫ్ట్ ఇంటర్నేషనల్ క్రీడాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మారువలేనివి

విజయనగరం కలెక్టరేట్, జూన్ 23, మేజర్‌న్యూస్: భారతీయ జనసంఘ్‌లివ్యవస్థాపక కర్త అయిన లిడాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వారి బలిదాన దివస్ (వర్ధంతి) సందర్భంగా విజయనగరం అసెంబ్లీ పరిధిలో గల నార్త్ జోన్మండల కార్యాలయంలో ఇమంది సుధీర్ సారధ్యంలో లిశ్యాం ప్రసాద్ ముఖర్జీ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు ఆదివారం అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర లికార్యవర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ ఆవిర్భావంనకు మూలమైన లిభారతీయ జనసంఘ్ పార్టీవ్యవస్థాపక కర్త స్వర్గీయ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని 1951, అక్టోబర్ 21 జనసంఘ్ పార్టీని స్థాపించారని స్థాపించిన ఎనిమిది నెలలకే 1952 సార్వత్రిక ఎన్నికల్లో జనసంఘ్ పార్టీ తరపున పోటీచేసిన ముగ్గురు పార్లమెంటు సభ్యులు గెలుపొందారని అందులో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఒకరని కొనియాడారు. ఈ సందర్భంగా బిజెపి విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుధీర్ మాట్లాడుతూ అఖండ భారతదేశం విడిపోకుండా ఒకటే దేశం ఒకే రాజ్యాంగం అన్న నినాదంతో మన దేశానికి ఒకే రాజ్యాంగం ఒకే ప్రధానమంత్రి ఉండాలని ఆ రోజు ఢిల్లీలో జరిగిన ఆర్టికల్ 370 ని ఎట్టి పరిస్థితులను జమ్మూ కాశ్మీర్ కి కల్పించకూడదు అని జవహర్లాల్ నెహ్రూ ను వ్యతిరేకిస్తూ అప్పటి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ చీఫ్) ఎం.ఎస్. గోల్వాల్కర్ జీ తో చర్చలు జరిపిన అనంతరం అక్టోబరు 21, 1951న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించాడు. ఆ పార్టీ సంస్థాపక అధ్యక్షుడిగా ముఖర్జీ వ్యవహరించాడు. అంతేకాకుండా నేహ్రూ కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా దేశం మొత్తానికి హిందువులు, ముస్లిములకు ఒకే విధమైన పౌర స్మృతి ఉండాలని ఉద్ఘాటించింది. గోహత్య, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 రాజ్యాంగ ప్రకరణపై కూడా వ్యతిరేకత చూపించారు. 1952లో జరిగిన ఎన్నికలలో జనసంఘ్ పార్టీ 3 స్థానాలలో విజయం సాధించగా కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారతీయ జాతీయ కాంగ్రెసు విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించాడు. జమ్ము కాశ్మీర్ అనే రాష్ట్రానికి ప్రత్యేక జెండా, ప్రత్యేక ప్రధానమంత్రి ఉండటాన్ని తీవ్రంగా నిరసించాడు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానమంత్రులు,

రెండు జాతీయ పతాకాలు ఉండటాన్ని సహించలేమని పేర్కొన్న తదితర కారణాల వల్ల 1953లో కాశ్మీర్ వెళ్ళి నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించీ సరిహద్దు వద్ద మే 11 న అరెస్టు అయ్యారని తెలిపారు. కొంతకాలం తర్వాత జూన్ 23, 1953 న కస్టడీలోనే ముఖర్జీ ప్రాణాలు వదిలాడు. ముఖర్జీ మరణంపై అనుమానాలు తలెత్తి విచారణ జరుపవలసిందిగా కోరిననూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి విచారణ జరుపలేదన్నారు.

ముఖర్జీ తల్లి జోగ్మాయా దేవి ప్రత్యేకంగా ప్రధాని నెహ్రూను కోరిననూ ఫలితం దక్కలేదు. ముఖర్జీ మరణం ఇప్పటికీ అనుమా నాస్పదమైన అంశంగానే మిగిలిపోయింది అని ఇమంది సుధీర్ అన్నారు. అటువంటి మహనీయులు కలలు కన్న అఖండ భారతదేశం నిర్మాణం కోసం నేటి భారత ప్రధాని శ్రీ నరేందర్ మోడీ జీ కృషి చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారనీ అందు కారణంగానే భారత పౌరులు మూడవసారి భారతీయ జనతాపార్టీ కి అవకాశం కల్పించారనీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం కొండలరావు, జిల్లా సెక్రెటరీ మజ్జి రమేష్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జమ్ము రాంబాబు, అప్పారావు దొరా, కుప్పిలి మోహన్ ఆచారి, సోము మహేష్, రిక్కా పైడిరాజు, లడ్డూ రాజ్ కుమార్ హీరావత్, బాసిన రామకృష్ణ, పడగల ధనుష్, బాబీ, పొన్నాడ దేవుడు, వానపల్లి రాంబాబు మున్నగు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు అవినీతి లేని పాలన జనసేన లక్ష్యం

- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో జన సైనికుల సేవలు - జనంలోకి జన సైనికులు వెళ్లాలి : నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్

నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: నరసన్నపేట జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ బలగ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనసేన పార్టీ కార్యాచరణ, ప్రజలకు అందించే సేవలు తదితర విషయాలపై నాయకులు కార్యకర్తల మధ్య ఇష్టాగోష్టి సమావేశాన్ని నిర్వహించారు. ఉమ్మడి ప్రభుత్వం చేపట్టనున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని, ప్రజల సమస్యలను గ్రామ గ్రామాన తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని, గ్రామస్థాయి నుండి ప్రతీ కార్యకర్త జనసేన పార్టీ బలోపేతానికి తమ వంతు కార్యాచరణ రూపొందించుకునే ముందుకు సాగాలని, అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాననుసారము ముందుకు సాగుతూ ప్రజలందరిలో భాగస్వాములుగా వారి కష్ట సుఖాలలో ప్రతి కార్యకర్త నాయకులు పాలు పంచుకోవాలని నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ సూచించారు. ప్రతి ఒక్కరిని గౌరవించుకుంటూ నాయకుల మధ్య సమన్వయంతో



ముందుకు సాగాలని అవినీతి లేని పాలన మన నాయకుడి లక్ష్యమని, ప్రజలందరూ దానినే కోరుకుంటున్నారని దానికి అనుగుణంగా జనసైనికులు ముందుకు సాగాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నరసన్నపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అత్యంత అవసరమైన రక్తదానం

విజయనగరం రూరల్, జూన్ 23, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్నవారికి అత్యంత అవసరమైన రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కన్సూమర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అచ్చిరెడ్డి పేర్కొన్నారు. మాతృభూమి సేవా సంస్థ అధ్యక్షులు ఇప్పలవలస గోపి పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ఎన్విఎన్ రక్తనిధి కేంద్రంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అచ్చిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం పట్ల అపోహలు వీడాలని, రక్తదానం చేసిన వ్యక్తి చురుకుగా, ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పలవలస గోపి మాట్లాడుతూ రక్త నిధి కేంద్రాల్లో రక్తం నిల్వల కొరతను అధిగమించేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక వ్యక్తిని బతికించే శక్తి రక్తదాతకు మాత్రమే ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లోక్సత్తా రాష్ట్ర నాయకులు బీసెట్టి బాబ్జి, బోని వికాశ్, బంటు అజయ్, అన్నదాత సుఖీభవ సంస్థ అధ్యక్షురాలు కాంచనలతో పాటు పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువత పాల్గొన్నారు. 50 యూనిట్ లు రక్తాన్ని రోటరీ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు.

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

నడుం బిగించిన గిరిజనులు

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు తమ గ్రామాల్ని పట్టించుకోవడం లేదని వారేమీ ఖాళీగా కూర్చోలేదు. తమ పని తామే పూర్తి చేసుకునేందుకు నడుం బిగించారు. శ్రమదానంతో రోడ్డు నిర్మించుకుని శెభాష్ అనిపించుకుంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయితీ బూరిక, చిన్నకోనేల గ్రామస్తులు ఎక్కడకు వెళ్లాలన్నా కి.మీ మేర కాలినడకనే వెళ్లాలి. అందుకనే అక్కడ ఒక కిలోమీటర్ రహదారిని గ్రామస్తులే శ్రమదానంతో నిర్మించుకున్నారు.

మెటా-ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్‌ను విసిసిఐ సత్కరించిన విసిసిఐ

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: నగరం ఆధారితమైన వైజాగపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ (విసిసిఐ) - దేశంలోని అత్యంత పురాతనమైన వాటిలో ఒకటి- వారి 4వ అవార్డ్స్ నైట్‌ని నేడు నిర్వహించింది. మెటా-ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ ప్రెసిడెంట్ అయిన సంధ్యా దేవనాథన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు, ఆమె సాధించిన విజయాలకు విసిసిఐ ద్వారా సత్కరించారు. యాదృచ్ఛికంగా దేవనాథన్ వైజాగ్‌కు చెందినవారు, ఆమె ప్రాథమిక పాఠశాల విద్యను సీతమ్మధా రలోని ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్‌లో పూర్తి చేసి, ఆపై ఆంధ్రా యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఆ తర్వాత, ఆమె ఢిల్లీలోని ఎఫ్ఎమ్ఎస్ నుండి ఎంబిఎ చేసారు. సింగపూర్‌లోని మెటాలో చేరడానికి ముందు సిటీ బ్యాంక్‌లో కొంత కాలం పనిచేశారు, ఆ తర్వాత ఆమె ప్రస్తుత స్థానంలో నియమితులయ్యారు. 2023లో ఫార్చ్యూన్ ఇండియా అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో ఆమెకు 47వ ర్యాంక్ ఇచ్చింది.

విసిసిఐ నిజంగా గర్వించదగిన క్షణం!

సన్మానం పొందిన వారిలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ మరియు పి హెచ్ డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డైరెక్టర్ డాక్టర్ రంజీత్ మెహతా ఉన్నారు. మహిళా సాధికారత, వైద్య పరికరాలలో ఆవిష్కరణలు మరియు అత్యంత ఆశాజనకంగా ఉన్న స్టార్టప్‌లకు కూడా గుర్తింపు అవార్డులు ఇవ్వబడ్డాయి.

సిఎమ్ఆర్ అధినేత ఎమ్‌వి రమణకు అవార్డును అందజేస్తున్న మెటా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ విసిసిఐ అధ్యక్షులు ఎమ్ సుదర్శన్ స్వామి, అవార్డుల కమిటీ ఛైర్మన్ కంకటాల మల్లిక్ తదితరులు

గురుకుల పాఠశాల, కళాశాల గెస్ట్ టీచర్స్, లెక్చరర్స్, భాష వాలంటీర్స్, సమస్యలను పరిష్కరించాలి

-గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వినతిపత్రం

-మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, జూన్ 23, మేజర్‌న్యూస్: విజయవాడలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యరాణికు అరకు పార్లమెంట్ అధ్యక్షులు,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలు, గురుకుల పాఠశాల,కళాశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో గత పది సంవత్సరాలుగా పని చేస్తున్నా గెస్ట్ టీచర్స్, లెక్సరెర్స్,అలాగే ఐటీడీఏ పరిధిలో భాష వాలంటీర్స్ సమస్యలను పరిష్కరించాలని అందరికి సమనపనికి సమాన వేతనం చేసేలా చూడాలని కోరుతూవినతి పత్రాన్ని అందజేశారు.గిరిజన ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి కోసం కనీసం పట్టించుకోలేదుని సమస్యలు పరిష్కరించేలా మన ప్రభుత్వం ద్వారా కృషి చేయాలనీ, కోరారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి సానుకూలంగా స్పందిస్తూ వాటి పరిష్కారానికై తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

కిండంగిలో ఘనంగా మోదకొండమోత్సవాలు ప్రారంభం

పాడేరు, జూన్ 23, మేజర్‌న్యూస్: అల్లూరి జిల్లా కేంద్రం కిండంగి పంచాయితీ నక్కల పుట్టు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలు ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో కిండంగి సర్పంచ్ దుంబేరు శ్రీలక్ష్మి, ఎంపీపీ సొనారి రత్నకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జనపరెడ్డి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొత్తల త్రినాథ్ కుటుంబీకులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. యాత్రికులతో కలిసి అమ్మవారి ఆలయం నుంచి శతకం పట్టు వరకు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను, ఘటాలను తలపై ఉంచుకొని ఊరేగింపుగా వెళ్లారు. డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాలు, అంగరగల డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను శతకంపట్టు వద్ద ప్రతిష్టించారు. వందలాది మంది యాత్రికులు నక్కల పుట్టుకు వచ్చి శతకం పట్టు వద్ద కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకున్నారు. కొలువు ఉత్సవంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఘటాల ఊరేగింపు కన్నుల పండవగా సాగింది. శతకం పట్టు వద్ద బాణసంచా కాల్చి సందడి చేశారు. ఆదివారం నుండి మంగళవారం వరకు మోదకొండమ్మవారి ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పొనగంటి అప్పలరాజు, మునగపక నాగరాజు, కొత్తల అప్పారావు, సీసాలి భూపాల్, గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ప్రారంభం

విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: విశాఖ రెవెన్యూ డివిజన్ పరిధిలో సోమవారం నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ప్రారంభం కానుందని, విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు విశాఖపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతుల స్వీకరణ కార్యక్రమం మొదలవుతుందని, అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస

ఆదివారం చదవడం మా కిష్టం కార్యక్రమం

తెర్లాం, జూన్ 23, మేజర్‌న్యూస్: చదవడం మా కిష్టం అన్న కార్య క్రమం ఆదివారం నిర్వహించడం మాకెంతో ఇష్టం అంటున్నారు స్థానిక గ్రంథాలయం పాఠకులు. కాగా గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచే పుస్తక పఠనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పిల్లలకు కావలసిన మానసిక ఉల్లాసం ఉత్సాహం కలిగించే పుస్తకాలు ఇతిహాస కథలు హాస్య కథలు బాల మిత్ర కథలు ఇలాంటి పుస్తకాల ద్వారా మనో విజ్ఞాన ంకలుగుతుందని అన్నారు. అందుకు వారానికి ఆదివారం చదువు కోడానికి గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని ఆయన కోరారు. కార్య క్రమంలో ఆయనతో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పూసపాటిరేగ, జూన్ 23, మేజర్‌న్యూస్: జిల్లాలోని గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి చదివేందుకు గురుకుల విద్యాలయాల్లో ఈనెల 27 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కుక్కర్లో గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు బీబీ పూర్ణచంద్రరావు తెలిపారు. గురుకులాల్లో ఇప్పటికే కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ మరోసారి గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. విజయనగరం జిల్లాతో పాటు మన్యం జిల్లాలో ఉన్న గురుకుల విద్యాలయాలు కూడా ఆయా విద్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని అదే విద్యాలయాల్లో 27న కౌన్సిలింగ్ హాజరుకావాలని ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత భోజన వసతి తో పాటు డార్మెంటరీ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. అలాగే పోటీ పరీక్షలకు కూడా ఉపాధ్యాయుల ద్వారా తగిన శిక్షణ ఇవ్వడం అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ఆటో కార్మికుల అవగాహన సదస్సులు సిఐ వెల్లడి

పూసపాటిరేగ, జూన్ 23, మేజర్‌న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపితే చర్యలు తప్పవని భోగాపురం సీఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పూసపాటిరేగలో ఎస్సై సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వరరావు ఆటో కార్మికులకు అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఓవర్ లోడ్ తో నడిపిన, మితిమీరిన వేగంతో ఆటోల ప్రయాణం నిర్వహించిన చర్యలకు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆటోలలో డీజే లను ఏర్పాటు చేసి సౌండ్ తో ఆటోల నడిపిన భగవంతు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆటో నడిపే కార్మికులకు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలన్నారు. మైనర్ లో ఎవరైనా ఆటోల నడిపిన ఆటోలకు లైసెన్స్ లేకున్నా అటువంటి ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యేకూన రవికుమార్‌కు ఘన స్వాగతం

ఆమదాలవలస, జూన్ 23, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా ఆమదాలవలస నియోజకవర్గంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఆదివారం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ దగ్గర నుండి ఘన స్వాగతం పలికారు. గజమాలు లతోపాటు పువ్వులు లతో దారి పొడుగునా జై టిడిపి నినాదంతో మారు మోగింది. ఈ స్వాగత కార్యక్రమంలో మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సనపల డిల్లేశ్వరరావు, అన్నెపు భాస్కరరావు,నూకరాజు, తమ్మినేని అప్పలనాయుడు, తమ్మినేని సుజాత,గురు గుబెల్లి మోహనరావు, తమ్మినేని అప్పలనాయుడు, గొండు రమణమూర్తి, వండాన ఉదయ్ కుమార్, జోగి చంద్రశేఖర్, ఎండ అప్పలనాయుడు, పైడి లక్ష్మి, చిట్టివలస లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్సులో నిండు గర్భిణి ప్రసవం



రేగిడి, జూన్ 23, మేజర్‌న్యూస్: మండలం అంబాడ వెంకటాపురం గ్రామానికి చెందిన దార పావని అంబులెన్సు లో ప్రసవం జరిగింది.పావనికి ఆదివారం పురిటి నొప్పులు రావడంతో ఆశా వర్కర్ 108వాహనానికి సమాచారం అందించారు.వెంటనే సిబ్బంది అంబులెన్సు తో అక్కడికి చేరుకుని అంబులెన్సు లో ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో ఉనుకూరు దగ్గరకు వచ్చేసరికి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ప్రక్కకు ఆపి సిబ్బంది,ఏఎన్ఎం, ఆశా వర్కర్ ల సహాయంతో డెలివరీ చేయించారు.తల్లి మగ బిడ్డ కు జన్మనిచ్చింది.తల్లి పిల్ల ఆరోగ్యంగా ఉన్నట్లు బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఈఎంటి రామకృష్ణ, పైలట్ నారాయణరావు,ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్ సరోజనమ్మలను అభినందించారు.

సంక్షేమ వసతి గృహల్లో ఎయన్‌యంలు నియామకాలకు నిర్ణయం

డి యల్ ఓ జిల్లా అధ్యక్షులు సవర కుమార్

కొత్తూరు, జూన్ 23, మేజర్‌న్యూస్: రాష్ట్ర గిరిజన సంక్షేమ వసతి గృహలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో ఎయన్‌యంలను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి భాధ్యతలు చేపట్టిన రోజే ఎయన్‌యం నియామకానికి సంభందించిన ఫైల్ పై మొదటి సంతకం చేశారని దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు సవర కుమార్‌అన్నారు. బుధవారం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు.నూతన ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే విషయాన్ని పలు సార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లినా అప్పటి పాలకులు కనీసం పట్టించు కోలేదని అన్నారు. సంక్షేమ హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహల్లో ఎన్నో ఏళ్ల నుండి ఎ యన్ యం పోస్టులు నియామకం జరగలేదన్నారు.ఈ నియామకాలతో ఆదివాసీ గిరిజన పిల్లలు ఆరోగ్యం మెరుగుపడి వారి మరణాలు తగ్గుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేసిన సిబ్బంది ని గత ప్రభుత్వం తొలగించిందని అన్నారు. హాస్టల్స్ లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో నేషనల్ ట్రైబల్ పెడరేషన్ రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ చౌదరి లక్ష్మీనారాయణ, గిరిజన ఐక్యవేదిక మహిళా అధ్యక్షురాలు సవర హేమలత, డియల్ ఓ ఉపాధ్య క్షులు సవర దేశాయ్, జనరల్ సెక్రటరీ సవర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వరుణుని కరుణ కోసం రైతులు ఎదురు చూపులు

వంగర, జూన్ 23, మేజర్‌న్యూస్: వర్షాభావ పరిస్థితులకు తోడుగా నిప్పుల కొలిమివలే బానుడు మంటలు రేపుతున్న ప్రభావంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాని కి అంతటా దుక్కి దున్ని నారుమడులు సిద్ధం చేశారు. నారుమడులు సిద్ధం చేసి నప్పటికీ, నీరు లేక నారు పోయలేక పోతూ, రైతులుతీవ్ర ఆందోళన మద్య కొట్టు మిట్టాడుతున్నారు. చుట్టూ కాల్వలున్నప్పటికీ సాగు నీరు జూలై 10 దాటితే తప్ప విడుదల చేయరన్నది సంబంధిత అధికారులు తెలియ జేస్తున్న విషయం విధితొమే. వర్షాబావ పరిస్థితులు వల్ల ఇటు తోటపల్లి కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగు నీరు విడచి పెట్టనున్ననాగావళినది, అటు, మడ్డువలస, పెదంక్లాం కాల్వలకు నీరందించనున్నటు వంటి సువర్ణముఖీ నది, మడ్డువలస ప్రాజెక్టుకు నీరందివ్వనున్న వేహావతి నదుల్లో నామమాత్రాంగా నీరు వచ్చి డ్యాంలో కి చేరుతుండటంతో నీరు అనుకున్నంత లేక సకాలంలో ఆయకట్టు పంటపొలాలకు నీరు అందిస్తారా నన్న అనుమానాలు సాగు రైతుల్లో వ్యక్తం కాక తప్పటం లేదు. నాగావళి నది ద్వారా,అటు బ్యారేజ్ ద్వారా40 వేల ఎకరాలకు, ఇటు ప్రాజెక్టుట నుండి 1.20 లక్షల ఎకరాల పంటపొలాలకు, మొత్తం మీద 1.60.లక్షల ఎకరాల కు సాగు నీరు అందించవలసి ఉంటుంది.అదేవిదంగా మడ్డు వలస.ప్రాజెక్టు నుంచి 36 వేల ఎకరాల పైచిలుకు సాగు పొలాలకు నీరు అందించవలసి ఉంది.అంతే కాకుండా ఈ ప్రాజెక్టుకు నీరు చేరవేయనున్న జిటువంటి సువర్ణ ముఖీ నది నుండే, పెదంక్లాం కాల్వలకు సుమారుగా 3 వేల ఎకరాల పై చిలుక ఎకరాల సాగు భూమి కి నీరందించవలసి ఉంది. ఇంత సాగు భూములకు నీరందించే నదులు మీద ను ఎక్కడా సరియైన వర్షాలు కురవక పోవటం, ఇక్కడ భారీగా ఎండలు నిప్పులు కొలిమిలా కాస్తుండటంతో ఈ ఖరీఫ్ సీజన్‌కు సరిపడే నీరందించటం సాధ్యపడుతుందా అన్నఆందోళన మద్య రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. అదేవిధంగా భరించలేని మండిపోతున్న ఎండలకు ఉక్క పోత తోడు కావటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. చిల్లర పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. ఈ భానుడి భగ, భగలు, పూర్తిగా గాలి లేకపోవటం తో జనాలు ఉక్కపోత,చమటలకు అల్లాడిపోతున్నారు. చమటలు వల్ల పూర్తిగా నీరసించి పొయి ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజులు మేఘావృతమై ఉండి, హఠాత్తుగా ఆదివారం ఉదయం నుంచి మండే ఎండలకు ఇళ్లలో మంటలు,బయటకు వస్తే ఉక్కపోత చమటలకు ప్రజలు గ్రామాల్లో ప్రజలు అల్లాడి పోతున్నారు. చెట్లుకిందకు వెళ్లినా గాలి,చల్లదనం లేక ప్రజలు ఈ ఏడాది తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పటం లేదు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదుకావటం బహుశ గతంలో ఎన్నడూ లేనంతగా ఉన్నాయని వృద్ధలు అందోళనతో చెప్పారు.

అక్రమ మద్యం పట్టివేత

సంతబొమ్మాళి, జూన్ 23, మేజర్‌న్యూస్: మండలంలో శెలగపేట గ్రామానికి చెందిన అంగ ఢిల్లీశ్వరి అనే మహిళ అక్రమంగా మద్యం అమ్మకం చేస్తున్నారన్న సమాచారంతో కోటబొమ్మాళి ఎస్ఈబి ఎస్ ఐ అధ్వర్యంలో ఆదివారం తనిఖీ లో బాగంగా గృహంలో దాడులు నిర్వహించారు. నిందితురాలు ను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుండి 52 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈ బి పోలీసులు తెలిపారు. ఢిల్లీశ్వరి పై కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఈబి ఎస్సై కుమార్ తెలిపారు. తనిఖీలలో ఆయన తోపాటు సిబ్బంది ఉన్నారు. అలాగే నౌపడ పోలీస్ స్టేషన్ పరిధిలో షావుకారి శేషగిరి వద్ద అక్రమంగా తరలిస్తున్న 40 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు నౌపడ ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నర్సీపట్నం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

గాంధీ విగ్రహ ప్రతిష్టాపన

ముఖ్యఅతిథిగా క్లబ్ అంతర్జాతీయ డైరెక్టర్ మురళీకృష్ణ

నర్సీపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: నర్సీపట్నం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సోమవారం ఉదయ అస్తమయ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు ఆర్థిక సహాయంతో ప్రతిష్టించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనిత క్లబ్ అంతర్జాతీయ డైరెక్టర్ మండవిల్లి మురళీకృష్ణ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నారాయణ రావు మాట్లాడుతూ, రెండు రోజులపాటు ఉదయాస్తమయ సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణతో పాటు పేదవారికి గొడుగులు, పోలీసు సిబ్బందికి రేడియం జాకెట్లు, విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు అందజేశామన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ డైరెక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ఉన్న 2,800 క్లబ్ ల ద్వారా రెండు రోజులపాటు జరిగే సూర్యాస్తమయ సేవలలో భాగంగా కోట్లాది రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దానిలో భాగంగా నర్సీపట్నంలో పూజ్య బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. విగ్రహ దాత వెలగా నారాయణరావు, వాసవి వనిత క్లబ్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజనల్ చైర్మన్ పరమేష్, కార్యదర్శి గోపాల్, గౌరవ అతిథి అయ్యప్ప, జోన్ చైర్మన్ రమేష్, వాసవి వనిత క్లబ్ దేవత అరుణ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసుల, రైడ్

ఆనందపురం, జూన్ 23, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలములో దుక్కవానిపాలెం శివారు ప్రాంతములో కోడి పందాలు ఆడుతున్న వారిపై ఆనందపురం పోలీసులురైడ్ అందులో ఏడుగురు వ్యక్తులను, ఆరు బైకులు, రెండు కొడి పుంజులు, 10,100/- నగదును స్వాధీనపరచుకొని, వారిపై ఆనందపురం ఇన్స్పెక్టర్ టీ వీ తిరుపతి రావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు ,ఈ రైడ్ లొ సంతోష్, శివ మరియు రైటర్ గాంధీ, సిబ్బంది రైడ్ లో పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడును అభినందించిన మంత్రి శ్రీనివాస్

విజయనగరం కలెక్టరేట్, జూన్ 23, మేజర్‌న్యూస్: నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఘనంగా ఒలింపిక్ దినోత్సవం

క్లబ్ అధ్యక్షుడు రావు శ్రీనివాసరావు

బొబ్బిలి, జూన్ 23, మేజర్‌న్యూస్: వీర బొబ్బిలి క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఉదయం అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ఒలింపిక్ డే రన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్యర్యంలో క్రీడాకారులు క్రీడాభిమానులు క్లబ్ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారని క్లబ్ అధ్యక్షుడు రావు శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో క్లబ్ గౌర అధ్యక్షులు ఐవి రాజేశ్వరరావు, ఆర్ కె చౌదరి, కార్యదర్శి సిరిపురుపు ప్రసాద్, మీసాల వినయ్ కుమార్, నిర్వాహకులు మాస్టర్స్ అంతర్జాతీయ క్రీడాకారులు, క్లబ్ అధ్యక్షులు రావు శ్రీనివాస్ రావు తెలిపారు.

ఘనంగా ఎస్ఒఎస్ చిల్డ్రన్స్ విలేజ్ డే వేడుకలు

భీమునిపట్నం, జూన్ 22, మేజర్‌న్యూస్: ఎస్ఒఎస్ చిల్డ్రన్స్ విలేజ్ విశాఖపట్నం, భీమిలి ఎస్ఒఎస్ దేని ఘనంగా నిర్వహించారు. ఎస్ఒఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌ల వ్యవస్థాపకుడు దివంగత డాక్టర్ హెర్మన్ జిమెనర్ జన్మదినాన్ని స్మరించుకునే ప్రత్యేక సందర్భం దే నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అతిథి, జి జయదేవి, పీడీ డబ్ల్యూ డి సి డబ్ల్యూ అండ్ ఈ.ఒఎమ్ శరత్ బాబు, డిస్ట్రిక్ట్ ప్రోబషన్ ఆఫీసర్, జువినీలే వెలఫేర్ డిపార్టుమెంటు ఎమ్ ఆర్ ఎల్ రాధ, ఫైర్ పర్సన్ ఆఫ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జయదేవ్ మాట్లాడుతూ పిల్లలు మంచి విద్యావంతులుగా తయారై జీవితంలో బాగా స్థిరపడాలని మీకు ఎస్. ఒ. ఎస్. చేస్తున్న సేవలు ఎప్పుడు ఉన్నతమైన శిఖరాలకు సమాజంలో మంచి పౌరులుగా స్థిరపడాలని ఆశిస్తున్నాను. శరత్ బాబు డిపిఓ గ మాట్లాడుతూ పిల్లలు అందరూ మంచి వృత్తి నైపుణ్యాలను నేర్చుకొని ఉద్యోగాలలో స్థిరపడి మంచి పేరు తేవాలని సూచించారు. టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు చేతి గడియారాలు, ట్రావెలింగ్ బ్యాగ్స్ ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నృత్యం, గానం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మరిన్నింటితో సహా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ప్రదర్శించారు. ఈ రోజు 31 ఎస్. ఒ. ఎస్. చిల్డ్రన్స్ విలేజెస్ ఇండియాలో, 22 రాష్ట్రాలు/యు టి లలో, శ్రీనగర్ నుండి పూణే

మరియు భుజ్ నుండి షిల్లాంగ్ వరకు 440 కంటే ఎక్కువ కుటుంబ గృహాలలో 6,500 మంది పిల్లలు నివసిస్తున్నారు. వారు ఎస్. ఒఎస్. తల్లులు, సంఘాలను సాధికారత చేయడంలో అసాధారణమైన పని కోసం సంస్థకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. నిస్వార్థ సంరక్షకులు(మదర్స్), అటువంటి అద్భుతమైన పిల్లల మధ్య ఉండటం గౌరవం, ఈ చిరస్మరణీయ సాయంత్రం కోసం నేను మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎస్. ఒ. ఎస్. చిల్డ్రన్స్ విలేజెస్ ఇండియా సి ఈ ఒ సుమంత కర్ హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. ఎస్. భీమిలి ఇంచార్జ్ సి .మనీ కందన్, కుటుంబ బలోపేత కార్యక్రమం ఇన్చార్జ్ దుర్గా రాజు, ఎస్ఓఎస్ సిబ్బంది ఆర్. కృష్ణవేణి, జాన్ పీటర్, ఆర్ఎస్ నాయక్,సంజయ్ మరియు ఎస్ఓఎస్ తల్లులు 250 మంది పిల్లలు పాల్గొన్నారు.

కాపు కార్పొరేషన్ పదవులు సంఘాల నాయకులకే ఇవ్వాలి

రాష్ట్ర కాపు సంక్షేమ సేవా సమితి వినతి

చీపురుపల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ పదవులు కాపు సంఘాల నాయకులకే ఇవ్వాలని రాష్ట్ర కాపు సంక్షేమ సేవా సమితి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం ద్వారా తెలియజేసినట్టు సంఘం జిల్లా ప్రతినిధి, కాపు జే ఏ సి నాయకుడు సర్విశెట్టి వెంకటేశ్వర రావు తెలిపారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు మానికొండ కోదండపాణి, ఆర్జ గజేంద్ర, సత్యనారాయణ, నల్ల వెంకన్న, కొక్కిరాల సంజీవ్ కుమార్, సత్యనారాయణ, కె వి రమణ, తదితర ఉమ్మడి 13 జిల్లాల ప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళగిరి టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబుని కలసి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. గతంలో కార్పొరేషన్ పదవులు రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులకు ఇవ్వడం వలన ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు కిందిస్థాయి వరకు చేరలేదని, కుల సంఘాల నాయకులు, రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చేందుకు కాపులు ఎంతో కృషి చేశారని చెప్పారు. ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో వున్న కాపులందరు ఏకమై ఓటును దుర్వినియోగం చేయకుండా కూటమి అధికారంలోకి కారణమైన కాపు కుల సంఘాల నాయకులు, కార్యకర్తలకు కుల కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పించాలని ముఖ్యమతిని కోరినట్టు తెలిపారు. అలాగే కాపులకు 1966 వరకు ఉన్న రిజర్వేషన్లు ఎటువంటి కారణం లేకుండా తొలగించారని, తమ రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగించాలని వినతి పత్రం లో కోరినట్టు వెంకటేశ్వరరావు తెలిపారు.

రాష్ట్ర కళింగ కోమటి అధ్యక్షునిగా

ఎన్నికైన బోయిన గోవిందరాజులు

కోటబొమ్మాళి, జూన్ 23, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి అధ్యక్షునిగా బోయిన గోవిందరాజులును ఉత్తరాంధ్ర జిల్లాల వైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీకాకుళంలో ఆదివారం మాజీ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కోణార్క్ శ్రీనివాస్ అధ్యక్షతన కలింగ వైశ్య భవనంలో సమావేశం జరిగింది. 4 నెలలు ముందుగానే ముందుగా రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కోనార్క్ శ్రీనివాస్ ఎన్నికల అనంతరం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుందామని అంతవరకు అధ్యక్షునిగా కొనసాగాలంటే నేటి వరకు నేను అధ్యక్షునిగా ఎన్నికై పదవీకాలం ముగియడంతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. అయితే కొనసాగానని అన్నారు. అనంతరం గోవిందరాజులు మాట్లాడుతూ 2014 లో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కళింగ కోమటి కులానికి బిసి సాదించుకున్నామని , నేడు ఓబిసి సాధించేవరకు నిద్రపోనని హామీ ఇచ్చారు. ఏడుపదుల వయసులో అధ్యక్ష పదవి నాకు భారమేనని అయినప్పటికీ కళింగ కోమటి కులం అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయిన రమేష్, కోటబొమ్మాలి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళాసు క్రిష్టారావు , కోటబొమ్మాలి టిడిపి పట్టణ అధ్యక్షులు కోరాడ గోవిందరావు, కోరాడ హరిగోపాల్ పివి రమణ, కోరాడ రమేష్ టెక్కలి వైశ్య సంఘం అధ్యక్షులు లాడి శ్రీనివాస్ , మాజీ కళింగ కార్పొరేషన్ చైర్మన్ అన్నవరపు సూరిబాబు కోరాడ రాంప్రసాద్ జామి వెంకటరమణ,ఊన్న పెద్దబాబు తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల కళింగ కోమటి అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే చేతుల

మీదగా విత్తనాలు పంపిణీ

పూసపాటిరేగ, జూన్ 23, మేజర్‌న్యూస్: కేంద్రమైన పూసపాటిరేగలో ఎమ్మెల్యే లోకం మాధవి చేతుల మీదుగా వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారిని నీలిమ తెలిపారు. ఎమ్మెల్యే అయ్యాక తొలిసారిగా అధికారి కార్యక్రమానికి లోకం మాధవి రావడంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

గురుకుల కళాశాలలో 6 నుంచి 9వ తరగతి

సీట్లు కోసం దరఖాస్తులు చేయండి

ప్రిన్సిపాల్ పద్మావతి

వంగర, జూన్ 23, మేజర్‌న్యూస్: వంగర మండలంలోని మడ్డువలస అంబేద్కర్ గురుకుల మహిళల కాలేజీలో 6 నుంచి 9 తరగతిలో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి. పద్మావతి తెలిపారు.ఈ నాలుగు తరగతుల సీట్లు ఖాలీలున్నాయన్నారు.ఈ సీట్లు భర్తీకి అర్హులైన విద్యార్థులు నుండి ఈనెల 25 లోగా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తులు చేసుకొన్న వారికి పరీక్ష ఉంటుందని పరీక్షల్లో అర్హత సాధించిన వారికే ఈ కళాశాలలో సీటుఇవ్వగలమని తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకొనేటపుడు ఎగ్జామ్ కోసం విద్యార్థులు తమ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ ను పాఠశాలకు సమర్పించవలసి ఉంటుందన్నారు.పాఠశాలలో 29న ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా సీటు కేటాయిస్తామన్నారు. పరీక్షకు సీటు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పరీక్ష వ్రాసే వారు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు మడ్డువలస అంబేద్కర్ గురుకులంలో నిర్వహించటం జరుగు తుందన్నారు.

సోమవారం నుంచి కలెక్టర్ గ్రీవెన్స్‌డే

లక్కవరపుకోట, జూన్ 23, మేజర్‌న్యూస్: వచ్చే సోమవారం నుంచి ప్రతి సోమవారం కలే క్టర్ గ్రీవెన్సు డే విజయనగరం కలెక్టర్ వారి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేసారని ఎంపీడీఓ రూపేష్ తెలిపారు ఎన్నికలు కారణంగా గ్రీవెన్స్ డే వాయిదా వేసిన సంగతి విధితమే ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వము ఏర్పాటు అవడం తో మళ్లి గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారు దీనికి సంబంధించి అధికారిక సమాచారము ప్రజలకు గ్రీవెన్స్ డే కోసం తెలియ జేయవల సిందిగా కాకెక్టర్ ఆదేశించినట్లు ఎంపీడీఓ తెలిపారు ఈ విషయం అన్ని పంచాయతీ కార్యాలయాలకీ తెలిపి ప్రజలకు దండోరా ద్వారా తెలియజేయాలని తానూ ఆదేశించినట్లు మూడో తెలిపారు అలాగే ఎంపీడీఓ తహసీల్దార్ కార్యాలయంలో కూడా గ్రీవెన్స్ డే నిర్వహించవలసి ఉంటుంది.

రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాల

కే. కోటపాడులో వైభవంగా
శ్రీ అభయాంజనేయ స్వామి 6వ వార్షికోత్సవం

కే. కోటపాడు, జూన్ 23, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కే కోటపాడు లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం జరిపారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంజరపు బ్రహ్మాజీ, సురేష్, శ్రీను, నాగభూషణం, మల్లికార్జున ,వాసు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్స్ పండిస్తున్న యువరైతు లెక్కల కోటి
కే.కోటపాడులో రాణిస్తున్న డ్రాగన్ ఫ్రూట్స్

కే కోటపాడు, జూన్ 23, మేజర్‌న్యూస్: ఈనాటి సమాజంలో అంతా కలుషితం అయ్యి ప్రాణాలకే ముప్పు వాటిల్లుతున్న రోజులు చూస్తూనే ఉన్నాం. వాటికి అనుగుణంగా మానవుడు జీవిత కాలం పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అనారోగ్యం పాలు కాకుండా ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి కొత్త పద్ధతులు పాటించి ముందుకు వెళ్లడం మంచిది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్గానిక్ పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్స్ పండిస్తున్న యువ రైతు లెక్కల కోటేశ్వరరావు అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం, ఏ.కోడూరు గ్రామంలో సుమారు నాలుగు ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్స్ పండిస్తున్నారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్ ప్రతినిధి తనను కలవగా లెక్కల కోటేశ్వ రావు మాట్లాడుతూ, ఈ డ్రాగన్ ఫ్రూట్స్ పంట మన ప్రాంతంలో సాగు చేయడానికి సూచనలు, సలహాలు తీసుకుంటూ, ఆరు నెలలపాటు క్షుణ్ణంగా పరిశీలించాను అన్నారు. తాను ఏ. కోడూరులో తన సొంత వ్యవసాయ భూమిలో మొక్క నాటి రెండు సంవత్సరాలు పూర్తవుతుందని,ఈ పంట వేసిన ఒకటిన్నర ఏడాదికే పంట రావడం మొదలైంది అన్నారు. ఈ పంట 20 ఏళ్లు పాటు రైతుకు లాభదాయకంగా ఉంటుందన్నారు. అలాగే ఈ డ్రాగన్ ఫ్రూట్ మార్కెట్లో మంచి డిమాండ్ అని

చెప్పారు. డ్రాగన్ ఫ్రూట్ వల్ల కలిగే ప్రయోజనాలు షుగర్ కంట్రోల్ లో ఉంటుందని, గుండెకి మేలు చేస్తుందని, అలాగే కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని, ఈ ఫ్రూట్ గుజ్జులో ఒమేగా- త్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయని, ఇవి మంచి కొలెస్ట్రాల్ పెంచేందుకు సహాయ పడతాయని చెప్పారు. అలాగే మెదడుకు మంచి చేస్తూ మెదడును చురుగ్గా పనిచేయడానికి సహకరిస్తుందని అన్నారు. ఈ పంటను ఇప్పుడున్న యువ రైతులు అందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని, ప్రభుత్వ.

ఉచిత ఈఎన్‌టి మెడికల్ క్యాంపునకు స్పందన

కే కోటపాడు, జూన్ 23, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కే కోటపాడు లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత ఈ .ఎన్. టి. మెడికల్ క్యాంపు జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ కు మండలంలోని అన్ని గ్రామాల నుండి చెవి, ముక్కు, గొంతు,కు సంబంధించిన రోగ బాధితులు హాజరయ్యారు. సుమారు గా 80 మంది వరకు వైద్య సేవలు పొందారు. ఈఎన్‌టి డాక్టర్ సతీష్ రెడ్డి రోగ బాధితుల సమస్యలు తెలుసుకుని, వారికి కావలసిన విధంగా వైద్య సేవలు అందించారు. ఈయన తోపాటు డాక్టర్ దానియల్, అకౌంటెంట్ శ్యామ్, ఏఎన్ఎం బండారు వెంకటలక్ష్మి, సత్య, మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా సుదర్శనహోమంలు

గరుగుబిల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమములు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హోమములు జరిపించుకున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హోమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ పర్యవేక్షణలో రుత్విక్కులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హోమంలు కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం జె కె పూర్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు హోమము కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు
చోడపల్లి నుంచి బైక్ ర్యాలీ
ఉమ్మడి పార్టీ నాయకులు

అచ్చుతాపురం, జూన్ 23, మేజర్‌న్యూస్: యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి ఎన్నడూ లేని విధంగా భారీ మెజారిటీతో విజయం సాధించిన సుందరుపు విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయడానికి విజయవాడ వెళ్ళి తిరిగి నియోజకవర్గం లోకి అడుగు పెట్టిన సందర్భంగా ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్ కు స్వాగతం పలకడానికి తేలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కర్రి వెంకటరమణ,జనసేన పార్టీ గ్రామ నాయకులు గెంజ రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారుగా 150 బైక్ లతో చోడపల్లి గ్రామం నుంచి ర్యాలీగా బయలుదేరి పులపర్తి వెళ్లి ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తేలుగుదేశం పార్టీ యువకుడు కాకి సోము నాయుడు, శంకర్ రావు,రమణ, అల్లు దేముడు,శ్రీను గెద్దాడ నూకరాజు,రంగాల దేముడు, కర్రి కృష్ణ రావు, పితాని రాంబాబు, రేకి, జనసైనికులు వడిశల సూర్య చంద్ర రావు,గెంజ త్రినాథ్, వడిశల అరుణ్ కుమార్, గెంజ రవి, పితాని రమేష్ , బండి రాజేష్,అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

కాపు జాతి ఐక్యత అభివృద్ధి సంక్షేమం కోసం పని చేస్తూన్న
కాపు సంఘాల ప్రతినిధులుకు మాత్రమే ఇవ్వాలి

అచ్చుతాపురం, జూన్ 23, మేజర్‌న్యూస్: కాపు కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులను కాపు జాతి ఐక్యత,అభివృద్ధి,సంక్షేమం కోసం పని చేస్తున్న కాపు సంఘాల ప్రతినిధులకు మాత్రమే ఇవ్వాలి.కాపు సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకుడు కర్రి వెంకట రమణ డిమాండ్నివారం మంగళగిరిలో రాష్ట్ర కాపు సేవా సమితి అధ్యక్షుడు కోదండపాణి ఆద్వర్యంలో జరిగిన రాష్ట్ర కాపు రాజకీయేతర కాపు సంఘాల ప్రతినిధుల సమావేశంలో కాపు సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి వెంకటరమణ మాట్లాడుతూ కాపుల ఐక్యత అభివృద్ధి సంక్షేమం కోసం కొన్ని దశాబ్దాల కాలంగా పనిచేస్తున్నటువంటి రాజకీయేతర కాపు సంఘాల ప్రతినిధులకు ఇవ్వాలని, ఎందుకంటే ఈ యొక్క కాపు కార్పొరేషన్ నిధులు అర్హత గల అణగారిన కాపు కుటుంబ సభ్యులు ఎవరు ఎవరనేది గుర్తించి వారికి ఇవ్వడం వల్ల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ నిధులను సక్రమంగా వినియోగించుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. కావున గత ప్రభుత్వాల వలె కాపు జాతి కి ఏమీ పని చేయనటువంటి వ్యక్తులకు ఇచ్చినట్లయితే ఈ యొక్క నిధులను సక్రమంగా వినియోగించుటకు అవకాశం ఉండదు కావున కాపు జాతి సంక్షేమం గురించి ఎవరైతే పని చేస్తున్నారో వాళ్లను జిల్లాల వారీగా గుర్తించి డైరెక్టర్ పదవులను మరియు చైర్మన్ పదవిని అటువంటి వ్యక్తులకు ఇవ్వాలని ఈ సందర్భంగా కర్రి వెంకటరమణ డిమాండ్ చేశారుసమావేశం నకు హాజరైన రాష్ట్ర రాజకీయేతర కాపు సంఘాల ప్రతినిధులు అందరూ ఆమోదం తెలిపారు.అంతేకాకుండా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం రాజకీయాలకతీతంగా రాష్ట్ర కాపు రాజకీయేతర సంఘాలన్నీ కూటమి అభ్యర్థుల గెలుపునకు రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేశారని తెలిపారుకావున ఈవిషయమై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచించి అర్హులయిన కాపు సంఘాల ప్రతినిధులకు మాత్రమే ఇవ్వాలని కోరారులి

ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్‌కు ఘన స్వాగతం
-అచ్చుతాపురంలో బారీ బహిరంగ సభ
-సభలో పాల్గొన్న యలమంచిలి ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్

అచ్చుతాపురం, జూన్ 23, మేజర్‌న్యూస్: ఎలమంచిలి నియోజకవర్గసుందరపు విజయోత్సవ ర్యాలీ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం నియోజకవర్గానికి వచ్చిన సుందరపు విజయ్ కుమార్ కు ఘనస్వాగతం లభించింది. అసెంబ్లీ నుండి నేరుగా వచ్చి ఎటికొప్పాక బండిమాంబ అమ్మవారిని దర్శించుకుని అక్కడనుండే పాల్గొన్నారు. ఏటికొప్పాక విజయోత్సర్యాలీలో నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ఏటికొప్పాక బండమ్మ అమ్మవారి దగ్గరనుంచిరేగుపాలెం జంక్షన్ ల గుండా లైను కొత్తూరు, ఎలమంచిలి పట్టణంమీదుగా కొత్తపాలెం సెంటర్ నారాయణపురం జంక్షన్ మీదుగా కొత్తూరు పంచదారల, వెంకటాపురం, జంక్షన్ మీదగా అచ్యుతాపురం చేరుకుంది. అక్కడ తహశీల్దార్ కార్యాలయం గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. విజయోత్సవ ర్యాలీలో వేలాదిగా మహిళలు, పురుషులు తరలివచ్చి స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో బైకులు కూడా ర్యాలీగా వెనక వచ్చారు. పిఎన్ఆర్ పేట, పులపర్తి ఎలమంచిలి లో ఎమ్మెల్యే విజయ కుమారి పై పూల వర్షం కురిపించారు. ల పొడవునా మహిళలు హారతులు పట్టారు. ఈ విజయోత్సవ ర్యాలీలో జనసేన ఉత్తరాంధ్ర పరిపరిశీలకులు సుందరపు సతీష్, టీడీపీ , నేతలు మీటింగ్ జనసీన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం
-గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు
-అధిక సంఖ్యలో పాల్గొన్న పాఠకులు

గరుగుబిల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించా రు. పద్యంలు, గద్యంలు మరియు క్రీడా పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా శాఖా గ్రంథా లయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లా డుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఎంతో ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువు కోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నా యన్నారు. గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయ వంతంగా నిర్వహిం

చడంతో పాటు విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. ప్రస్తు తం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూద నరావుతెలిపారు. ఈకార్య క్రమంలో పాఠకులు , విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు గడ్డం గీసి, హెయిర్ కట్ చేసి 'సేవ'

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: జనం ఏమైతే మాకేంటన్నట్టున్న ప్రస్తుత సమాజంలో 'యువ సేవ' స్వచ్ఛంద సంస్థ అభాగ్యులకు అండగా నిలుస్తోంది. వారిని చేరదీసి, ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాల్ని సక్రమంగా అందేలా చేస్తోంది. ఆధార్ సేవల్ని వారి దరికి చేర్చేందుకు కృషి చేస్తోంది. ఆ సేవలో భాగంగానే గురువారం ఇక్కడి సంగం-శరత్ థియేటర్ సమీపంలో రోడ్డుపై ఉన్న 40మందికి ఆ సంస్థ వలంటీర్లు గడ్డం గీసి, హెయిర్ కట్ చేసి నిరాశ్రయుల కళ్లలో వెలుగులు నింపారు. నెలకు రెండు మార్లు ఈ తరహా సేవలందిస్తుంటామని, సంస్థ ఫౌండర్ పీలా హరి ప్రసాద్ తెలిపారు. 2012లో ఓ షెల్టర్ హోంలో అక్కడి మదర్ థెరీసా సిస్టర్స్ తాను సేవ చేసేందుకు ఉపయుక్తులయ్యేలా చేశారని, ఈ సమాజానికి ఏం చేయాలని అడగ్గా నిరాశ్రయులకు సేవ చేయాలని సూచించారని, అప్పుడు తనకు ఈ ఆలోచన వచ్చి, గడ్డం గీయడం, కటింగ్ చేయడంలో శిక్షణ పొందానని తెలిపారు. కుల, మత బేధాల్లేకుండా పేదల్ని ఆదుకుంటున్నామని, గాజువాకకు చెందిన దండా రాజు అనే వ్యక్తికి సెక్యూరిటీ విభాగంలో ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గురువారం నాటి కార్యక్రమంలో యువ సేవ వలంటీర్లు సింహాచలం, రవికిరణ్, నరేష్, అజయ్ తదితర వలంటీర్లు సేవలందించారు.

మద్యంసేవించి వాహనాలు నడిపితే చర్యలు
-ఎస్సై అమ్మనరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్
-ఖడ్గవలస జంక్షన్‌లో డ్రంక్ డ్రైవ్

గరుగుబిల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు హెచ్చరించారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్లో ఆదివారం ఎస్సై అమనరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ ను నిర్వహించారు. అనంతరం ఎస్ఐ అమ్మనరావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయమును గుర్తుంచు కోవాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులపై చర్యలు తప్పవని ఈసందర్భముగా పేర్కొన్నా రు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీరు, ఉపాధి అవకాశాలు
కల్పించేందుకు చర్యలు: కిమిడి

చీపురుపల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా నియోజకవర్గానికి ఆదివారం వచ్చిన కిమిడి కళావెంకటరావు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కిమిడి కళావెంకటరావుకి అభినందనలు తెలపడానికి ప్రజాప్రతిని ధులు, అధికారులు, అభిమానులు కార్యకర్తలు హాజరుకాగ అందర్నీ పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయంలో ప్రజా ఆమోగ్య పాలన వుంటుందని తెలిపారు. తోటపల్లి పనులు పూర్తి చేసి నియోజకవర్గానికి సాగు నీరందించే విధంగా కృషి చేస్తామన్నారు. మూతపడిన పరిశ్రమలను తెరిపించే విధంగా చర్యలు తీసుకొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, టీడీపీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్ బాబు, గవిడి నాగరాజు, బలరాం, మురళీ, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, పెద్ది వెంకటేష్, సన్యాసప్పల నాయుడు, మహంతి వెంకట రమణమూర్తి, రామ కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

500 స్టోర్‌ల మైలురాయిని చేరుకున్న క్రోమా

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: క్రోమా తమ 500వ స్టోర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది కంపెనీ వృద్ధి మరియు విస్తరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. 'హ్యాపీ 500 టు యు' ప్రచారాన్ని ప్రారంభించడంతో ఈ సందర్భాన్ని వేడుక జరుపుకుంటున్నారు. దేశవ్యాప్తంగా నిరంతరంగా విస్తరిస్తున్న వినియోగదారుల కు అధిక-నాణ్యత కలిగిన ఎలక్ట్రానిక్స్ మరియు అసాధారణమైన కస్టమర్ సేవను అందించడంలో చూపుతున్న అచంచలమైన నిబద్ధత కోసం క్రోమా చేస్తున్న ప్రయత్నాలను ఇది నొక్కి చెబుతుంది. ఈ అద్భుతమైన విజయాన్ని వేడుక చేయటం తో పాటుగా , కస్టమర్‌లకు కృతజ్ఞతలు తెలిపేందుకు క్రోమా ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమంను ప్రారంభించింది. జూన్ 19 నుండి జూన్ 23 వరకు, క్రోమా స్టోర్‌లలో, క్రోమా డాట్ కామ్, మరియు టాటా న్యూ లోని షాపర్‌లందరూ చెక్‌అవుట్ వద్ద కూపన్ కోడ్ ' హెచ్ 500 టి యు ని ఉపయోగించడం ద్వారా తమ కొనుగోళ్లపై 10శాతం తగ్గింపును పొందవచ్చు.

ఈ పరిమిత-సమయ ఆఫర్ అనేది వినియోగదారులు చూపుతున్న అచంచలమైన మద్దతు మరియు విశ్వసనీయతకు క్రోమా యొక్క ధన్యవాదాలు తెలిపే మార్గం. ముఖ్యంగా, కూపన్‌కు ఎటువంటి వినియోగ పరిమితులు లేవు మరియు క్రోమా స్టోర్‌లలో, క్రోమా డాట్ కామ్ మరియు టాటా న్యూ తో సహా అన్ని సేల్స్ ఛానెల్‌లలో ఇది వర్తిస్తుంది కాబట్టి ప్రమోషన్ మరింత ప్రత్యేకమైనది. క్రోమా ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ డిప్యూటీ శిబాశిష్ ఈ మైలురాయి గురించి వివరించారు.

మానవ శరీరానికి పిట్నెస్ ఎంతో ముఖ్యం
చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)

విజయనగరం టౌన్, జూన్ 23, మేజర్‌న్యూస్: మానవ శరీరానికి పిట్నెస్ ఎంతో ముఖ్యమని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) అన్నారు. శనివారం , ఇసుక తోట విశాఖపట్నం లో నూతనముగా ఏర్పాటు చేసిన టోన్ ఫిట్నెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆమె పాల్గొని మాట్లాడుతూ మానవ శరీరానికి పిట్నెస్ ఎంతో ముఖ్యమని దీనికి అందరూ ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామని అందువలన యువత ఫిట్ గా ఉండాలన్నారు. గతంలో ఇటువంటి ఫిట్నెస్ కేంద్రాలు అందుబాటులో ఉండేవి కావని అందువలన యువత వీటిని ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను అల్లుడు ప్రదీప్ నాయుడు, టోన్ ఫిట్నెస్ ప్రోప్రైటర్ సూర్య, మేనేజర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్ సేవలకు రెడ్ క్రాస్ సత్కారం
128శిబిరాలు నిర్వహించిన దొర స్వామి

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: రక్తదానంపై అందరికీ అవగాహన కల్పిస్తూ, అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించిన బ్రాండిక్స్ సంస్థ ఇండియా భాగస్వామి పాచిపాల దొరస్వామిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ఎస్) విశాఖ జిల్లా శాఖ అభినందిస్తూ ఘన సత్కారం చేసింది. రెడ్ క్రాస్ విశాఖ చైర్మన్ డాక్టర్ వై.శివ నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ బ్రాండిక్స్ దొరస్వామి ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండు, నాలుగో ఆదివారం శిబిరాలు నిర్వహిస్తున్నారని, అలాగే నెలకు రెండు సార్లు నిర్వహించే ఉచిత నేత్ర వైద్య పరీక్షా కేంద్రంలోనూ అనేక మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషమన్నారు. ఇలా ఆరేళ్లగా 128నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి శంకర్ ఐ ఫౌండేషన్ సహకారంతో బాధితులకు ఉచితంగా మందులు, కళ్ళ జోళ్ళు అందజేసి, అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు కూడా చేస్తుండడం దొరస్వామి గొప్పతనమేనన్నారు. ఆరోగ్యవంతులంతా 3నెలలకోసారి రక్తదానం చేయొచ్చని, తద్వారా మరో మూడు ప్రాణాల్ని కాపాడినట్టవుతుందన్నారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఆ సాయం..గోల్డ్ మెడల్ తెచ్చింది
విజయ'లక్ష్మి విజయానికి సాగి సుబ్బరాజు ఫౌండేషన్ చేయూత

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: తండ్రి ఆటోడ్రైవర్..తల్లి గృహిణి. సోదరుడు బీటెక్ పూర్తి చేసి ఇటీవలే ఉద్యోగం సాధించాడు. కానీ తండ్రి సంపాదన పైనే ఆ కుటుంబం నడిచేది. అలాంటి సమయంలో విశా ఖకు చెందిన కె.విజయ లక్ష్మి అనే విద్యార్థినికి సాగి సుబ్బ రాజు ఫౌండేషన్ అండగా నిలిచింది. అమెకు ఆ సంస్థ చేసింది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు..గైడెన్స్, మోరల్ సపోర్ట్, మోటివేషన్, మెంటార్‌షిప్ లాంటివెన్నో అందించి పైకి లేపింది. పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఫార్మసీ పూర్తి చేసి గోల్డ్‌మెడల్ అందుకునేలా చేసింది. విజయలక్ష్మి సాయంత్రం వేళ అదే యూనివర్శిటీలో సాయంత్రం వేళ వీణ నేర్చుకునేందుకు సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేసేలా కూడా సాగి సుబ్బరాజు ఫౌండేషన్ సంస్థ సహాయపడిరది.

ఒక్క పదం చాలు

ఆర్థిక సాయం ఎవరైనా చేస్తారు..కానీ అంతకుమించి అన్నట్టు సాగి సుబ్బరాజు ఫౌండేషన్ ఎంతోమందిని జీవితంలో స్థిరపడేలా చేసింది. వారి మార్గదర్శకత్వం ద్వారా తామీ స్థాయికి వచ్చామని చాలా మంది సాయం పొందిన వారు కొనియాడుతున్నారు. ఆ సంస్థ సభ్యులు ఉమా రాజు సాగి, సుబ్బరాజు చెప్పే వ్యాఖ్యలు అంతటి తీరాలకు తీసుకు వెళ్తాయని చెప్పడంలో అతిశయోక్తి ఉండదు. జీవితంలో ఎంతెత్తుకు ఎదిగినా ఒదిగే ఉండాలని, నీతి, నిజాయితీ ఉండాలంటూ ఫౌండేషన్ సభ్యులు చెప్పే మాటలు వారిని సుదూరాలకు తీసుకు వెళ్తాయి.

చుట్టుమెట్ట గ్రామస్తులు ఆందోళన చెందకండి
జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సి.జమాల్ భాషా

పాడేరు, జూన్ 23, మేజర్‌న్యూస్: పెదబయలు మండలం, అరడకోట పంచాయతీ పరిది చుట్టుమెట్ట లో ఇద్దరు గిరిజనులు హఠాత్తుగా దుర్మరణం పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా తెలిపారు. గ్రామస్తుల భయాందోళనల నేపథ్యంలో నేడు (సోమవారం) గ్రామంలో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో సైకియాట్రిస్ట్ మరియు క్లినికల్ సైకాలజిస్ట్‌తో పాటు వైద్యుల బృందంతో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలందరికీ పరీక్షలు చేస్తామన్నారు. రక్తపోటు, షుగర్, హెచ్‌బి, సికిల్ సెల్ పరీక్ష, మలేరియా, నీటి పరీక్షలు మరియు ఇతర సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేస్తామన్నారు. చుట్టు మెట్ట గ్రామ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు ఆందోళన చెందకూడదని సూచించారు. గిరిజనులకు సేవ చేయడానికే ఇక్కడకు వచ్చివిధులునిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. గిరిజనుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటామని, ఇద్దరి మరణానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తామని వివరించారు. కావున ఎటువంటి భయాందోళన చెందవద్దని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

రాయపురాజుపేటలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

తొలిసారిగా మండల పార్టీ అధ్యక్షుడు గ్రామ సందర్శన



చోడవరం, జూన్ 23, మేజర్‌న్యూస్: మండలంలోని రాయపురాజుపేట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ఎన్ రాజుకు ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ స్వగ్రామం రాయపురాజుపేట ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన విజయానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఊట గడ్డపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని, గ్రామంలో ఇతర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ బొడ్డేడ రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ తదితరులు సాలువాలు పూలదండలు వేసి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి ,ఎమ్మెల్యే చే కేకు కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డెడ అచ్చయ్యమ్మ, పాల సంఘం అధ్యక్షులు బొడ్డేడ రాజు బాబు, ఈశ్వరరావు, బుద్ధ జగ్గారావు, బుద్ధ నాయుడు, చిన్న, శ్రీనివాసరావు, మల్ల జగ్గారావు, ఎల్లపు రామ అప్పారావు, స్థానిక మహిళలు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

హుకుంపేట వారపు సంతలో ట్రాఫిక్ సమస్య

-అడ్డుకట్ట వేయడంలో అధికారులు విఫలం
-తల్లి పిల్ల అంబులెన్సు ట్రాఫిక్ లో చిక్కుకోవడంతో ఇబ్బందులకు గురైన బాలింతలు

పాడేరు, జూన్ 23, మేజర్‌న్యూస్: అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలో శనివారం జరిగిన వారపు సంతలో తారా స్థాయికి చేరుకున్న ట్రాఫిక్ అంతరాయం ఎంతలా అంటే కాలినడకన నడిచేందుకు కూడా లేని పరిస్థితి ఏర్పడింది నిజమా కదా అనేది పై ఫొటోలు వీడియోలు చుస్తే నేరుగా కనిపిస్తుంది దీని బట్టి చుస్తే ట్రాఫిక్ అంతరాయం కట్టడి చేసే అధికారులు నిర్లక్ష్య ధోరణిగా విధులు నిర్వహిస్తున్నారని అనేక ఆరోపణలు వస్తున్నాయి ఆరోపణలే కాదు వాస్తవమనే చెప్పాలి దీనికి నిదర్శనంపై వున్నా ఫోటోలు చుస్తే నేరుగా కనిపిస్తుంది. ఈ ట్రాఫిక్ లో తల్లి పిల్లా అంబులెన్సు ట్రాఫిక్ లో చిక్కుకోవడంతో వాహనంలో వున్నా రోగులు ఇబ్బందులకు గురి అయ్యారు. సంబంతిత అధికారులు ట్రాఫిక్ సమస్య పరిస్కారం చేసేందుకు విఫలం అవుతున్నారు అనేది నేరుగా కనిపిస్తుంది కనుక తక్షణమే జిల్లా అధికారులు స్పందించి నేరుగా కనిపిస్తున్న సమస్య పై దృష్టి సారించి ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

నేడు ఉదయం 9 నుండి 6 గంటల వరకు పవర్ కట్

నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: నరసన్నపేట విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని పప్పుల వీధి, మార్కెట్ పరిసర ప్రాంతాలు జోగిపేట, మఠం వీధి, బైరాగి వీధి పరిసర ప్రాంతాలలో నేడు (సోమవారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏ.ఈ కోటేశ్వరరావు తెలియజేశారు. విరిగిన పాడైపోయిన విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు చేపడుతున్నట్లు వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందువల్ల విద్యుత్ సరఫరా నిలుపుదల చేయ బడు తుందని వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

కర్రివాని పాలెంలో రైతు పూజోత్సవం

పాయకరావుపేట, జూన్ 23, మేజర్‌న్యూస్: ఏరువాక పౌర్ణమ సందర్భంగా జె.డి ఫౌండేషన్ ,తేజ చరిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కర్రివానిపాలెం రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తేజ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దూలపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆహారం పండించే రైతును గౌరవించే ఉద్దేశ్యం తో జె.డి ఫౌండేషన్ రైతుల ను సన్మానించే కార్యక్రమం ను రూపు దిద్దారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా కర్రి వాని పాలెం గ్రామంలో ఏరువాక కార్యక్రమం నిర్వహించామన్నారు. కర్రి వాని పాలెం లో పోతు గోవిందరావు తో పాటు మరో 11 మంది రైతులకు పంచె, టవలు, స్వీట్ బాక్స్ ఇచ్చి పూలమాల తో సత్కరించడం జరిగింది.ముందుగా తేజా చారిటీ సభ్యులు పొలినాటి నానాజీ మాట్లాడుతూ ఎరువులు ,పురుగుల మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులు అడుగులు ముందుకు వేయాలని సూచించారు. అనంతరం బి.వి.వి.సత్యనారాయణ ,అక్కిరెడ్డి నాగేశ్వరరావు ,అప్పలరాజు లు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతే రాజు గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా మా చారిటీ పనిచేస్తుందన్నారు.రైతులకు జె.డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మా చారిటీ ద్వారా ఎటువంటి సహాయ సహకారాలు అందజేయడానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. అంతకుముందు 12 మంది ఉత్తమ రైతులకు ప్రశంసా పత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పోతు గోవిందరావు, పినపాత్రుని వెంకటరమణ ,వీరవెంకట సత్యనారాయణ, పోతు అచ్చియ్య దొర, మోహన రావు ,అప్పారావు ,మోకిన మహేశ్వర రావు, పోతు రాము, గొర్లి రాము, శ్రీను, పులి ప్రసాద్ ,శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడికి శుభాకాంక్షలు తెలిపిన గండి బాబ్జి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు స్పీకర్ గా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడుని అమరావతిలో ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.
(విశాఖపట్నం - మేజర్‌న్యూస్)

26న విశాఖ జిల్లా రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

గాజువాక, జూన్ 22, మేజర్‌న్యూస్: విశాఖ జిల్లా రేషన్ డీలర్ల నూతన కార్యవర్గంను ఈనెల 26వ తేదీన ఎన్నుకోబడుతుందని రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షుడు దివి లీలా మాధవరావు అన్నారు. ఆదివారం నాడు దివి లీలా మాధవరావు ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీకి అనుబందంగా విశాఖ జిల్లా నూతన కమిటీ అధ్యక్ష అభ్యర్థి గంట్యాడ అప్పలరాజు ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా నూతన అధ్యక్ష అభ్యర్థి గంట్యాడ అప్పలరాజు మాట్లాడుతూ 26న జరగబోవు రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నానన్నారు. జిల్లా రేషన్ డీలర్ల నూతన కమిటీకి గౌరవాధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావును ఉండాలని డీలర్లతో కలిసి కోరానని దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గౌరవ అధ్యక్షులుగా ఉంటానని చెప్పడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు.ఈనెల 26 బుధవారం నాడు ఉదయం 9.00 గంటలకు ఫంక్షన్ హాల్ ప్రహ్లాదపురం, వై జంక్షన్ సింహాచలం రోడ్ నందు విశాఖ జిల్లా చౌక దుకాణదారుల సంక్షేమ సంఘం

సమావేశం అనంతరం ఎన్నిక జరుగుతుందనీ ఈ సమావేశానికి జిల్లాలోని డీలర్లు అందరూ హాజరు కావలసిందిగా ఆయన కోరారుఈకార్యక్రమంలో కేసరపు సతీష్, నారింది శ్రీను, మణిబాబు,కోమటి శ్రీనువాసరావు,సూరిఅప్పారావు,కిలాని అప్పలరాజు,ప్రసన్న,వెంకట అప్పారావు, విశాఖ జిల్లా డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

గంటా శ్రీనివాసరావుకు మారుపల్లి అమరనాథ్ ఘన సత్కారం

- మత్స్యకారులు కు అందుబాటులో స్థలాలు కేటాయిస్తాం
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 4వ వార్డు చేపల తిమ్మాపురం మత్స్యకారులకు సముద్రతీరంలో స్థలాలు కేటాయిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం చేపల తిమ్మాపురం లో విశాఖపట్నం టౌన్ డ్రై ఫిష్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలు మారుపల్లి పార్వతమ్మ సభ్యులకు నిత్యవసర వస్తువులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మారుపల్లి అమరనాథ్ ఆధ్వర్యంలో భీమిలి ఎమ్మెల్యేగా ఎన్నికైన గంటా శ్రీనివాసరావు ని సొసైటీ అధ్యక్షురాలు మారుపల్లి పార్వతమ్మ, కార్యదర్శి మైలపల్లి ఎర్రమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికలు ముందు మత్స్యకారులు స్థలాలు చూపడం జరిగిందని మత్స్యకారుల కోరిక ప్రకారం వారికి స్థలాలు అందిస్తామని చెప్పారు. ఎన్నికల్లో వైసీపీ తరఫున ఎన్ని ఒత్తిడులు వచ్చిన మారుపల్లి అమర్నాథ్, మారుపల్లి పార్వతమ్మ తనకు అండగా నిలబడి ఎన్నికల్లో మంచి మెజార్టీ కల్పించారని మీరు చేసిన ఉపకారంకు రుణం తీర్చుకుంటానని చేప్పారు. మత్స్యకారుల సంబంధించిన సమస్యలు మీతో చర్చించి పరిష్కరిస్తానని చెప్పారు. మారుపల్లి అమరనాథ్ నాలుగు లక్షలు వెచ్చించి పేదలైన కుటుంబానికి రెండు వేలు నిత్యఅవసర సరుకులు అందించడం అభినందనీయమని గంటా శ్రీనివాసరావు ప్రశంసించారు. వైసీపీ బెదిరించిన టీడీపి పరంగా ఎన్నికల్లో పోరాడి మంచి మెజార్టీ అందించిందిన మారుపల్లి అమర్నాథ్ ని గంటా శ్రీనివాసరావు సత్కరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు గంటా నూకరాజు, గరికిన ఎల్లయ్య, కొయ్య ప్రసాద్ రెడ్డి, డి. ఎ. ఎన్. రాజు, పాసి నర్సింగరావు, బి. జె. పి. నియోజవర్గ కన్వీనర్ కె. రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జిల్లా కేంద్రంలో
యుటిఎఫ్ కార్యాలయ ప్రారంభం

పాడేరు, జూన్ 23, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్ ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్నిప్రారంభించారు. కార్యాలయం లోని ఆఫీసు గదిని రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. కిషోర్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఉపాధ్యాయ పోస్టులు తగ్గించడానికి తీసుకు వచ్చిన జి.ఓ నెంబర్: 117 ను ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా. లోకేష్ బాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తప్పకుండా రద్దు చేయాలనీ,గిరిజన ప్రాంతమైన అరుకు లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పట్లో ప్రస్తుత మన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు జి.ఓ.నెం: 3 పునః రుద్దరణ చేస్తామన్న హామీఇచ్చారని. ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు .ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లాయు టి ఆఫ్ అధ్యక్షులు వై.విల్సన్ బాబు, అధ్యక్షతన జరిగింది.కాగా అల్లూరి జిల్లా యు టి ఆఫ్ ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వివరిస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు టి.చిట్టిబాబు, సహా అధ్యక్షులు చీకటి. నాగేశ్వరరావు, పి.దేముడు, కె.రఘునాథ్, సీనీయర్ నాయకులు సూరిబాబు, రాంబాబు,సనాతన, బాబు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'విట్'తో బీఎస్ఎన్ఎల్ ఒప్పందం

హాజరైన డీజీఎం డాక్టర్ సత్యప్రసాద్

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో నైపుణ్యం, విజ్ఞానం పెంపొందించేందుకు, శిక్షణ ఇప్పించేందుకు విట్ (విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సంస్థ బీఎస్ఎన్ఎల్‌తో ఓ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు బీఎస్ఎన్ఎల్ డీజీఎం డాక్టర్ ఎం.సత్యప్రసాద్‌తో విట్ నిర్వాహకులు పత్రాలు మార్పిడి చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ ల్యాండ్‌లైన్స్ స్థానంలో వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థ చరిత్ర సృష్టిస్తోందన్నారు. టెలికాం రంగంలో వైర్డ్, వైర్‌లెస్ టెక్నాలజీ పరిణామంపైనా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.సుధాకర్ మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్‌తో భాగస్వామ్యం అనేది నాణ్యమైన విద్యను అందించడం వంటిదేనన్నారు. ఈ రంగంలో ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకే ఈ ఒప్పందం లక్ష్యమని ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ డాక్టర్ వి.మధుసూదనరావు, ఈసీఎం విభాగాధిపతి డాక్టర్ ఆర్. ఉమామహేశ్వరి, అసోసియేట్ డీన్ (ఆర్‌అండ్‌డీ) డాక్టర్ ఎ.సంపత్ దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఒలింపిక్ డే రన్

జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా 'ది ఒలింపిక్ అసోసియేషన్' ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులో ఆదివారం ఘనంగా ఒలింపిక్ రన్ నిర్వహించారు. కార్యక్రమాన్ని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, భారత వాలీబాల్ సమాఖ్య ఉపాధ్యక్షుడు గణబాబు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో క్రీడలకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఏపీలో క్రీడా మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తగిన ప్రాధాన్యత, గౌరవం లభిస్తుందన్నారు. అనంతరం అంతర్జాతీయ క్రీడాకారులు, వివిధ కేంద్ర క్రీడా సంఘాల ప్రతినిధులు కలిసి గణబాబును సత్కరించారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, డీఎస్‌డీవో జూన్ గేలియట్, శాయ్ ట్రైనింగ్ సెంటర్ అడ్మిన్ ఇన్‌చార్జి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వర్లు, అర్జున్ అవార్డీ జయరాం, అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేము చెప్పిందే నిజమైంది. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు

అనకాపల్లి ప్రతినిధి, జూన్ 23, మేజర్‌న్యూస్: స్థానిక సంస్థల నిధులు పక్కదారి పట్టాయని తాము ఆందోళన చేస్తున్న విషయమై నిజాలు బయటపడ్డాయని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు , జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత అన్నారు. ఈ విషయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను గ్రామపంచాయతీ నిధులను దొంగిలించి, దారి మళ్లించిన అధికారులపై ఉన్నతస్థాయి విచారణ జరిపించి బాధ్యులైన అధికారులను కఠినంగా శిక్షించి, దొంగిలింపబడిన మా 8629కోట్లను తిరిగి మాకు ఇవ్వండి అంటూ కోరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేశారు. పంచాయితి రాజ్ శాఖ మంత్రి గా పదవీ బాధ్యతలు తీసుకున్న పవన్ కళ్యాణ్ కి మా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్ర ప్రదేశ్ సర్పంచుల సంఘాలు శుభాకాంక్షలు తెలియ జేస్తూ న్నా మని అన్నారు.గత నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14 ,15 ఆర్థిక సంఘాల ద్వారాను, ఉపాధి హామీ పథకం ద్వారాను మా గ్రామ పంచాయతీలకు వేలకోట్ల రూపాయల నిధులు పంపితే ఆ నిధులను గత ప్రభుత్వం దొంగిలించి , దారి మళ్లించిందని మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘాల ఆధ్వర్యంలో నిరంత రాయంగా మూడు సంవత్సరాలపాటు గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు వివిధ రూపాల్లో భారీ ఎత్తున ఉద్యమాలు ,ఆందోళనలు చేశామన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చినా చెవిటివాడు ముందు శంఖం ఊదినట్టు గత రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించింది. ఈ సమస్యపై మీరు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో నిధులు దారి మళ్లించబడినట్టు ,దుర్వినియోగమైనట్టు అధికారులు ధ్రువీకరించారు. దీనిని బట్టి గత నాలుగు సంవత్సరాలుగా మేము చేస్తున్న ఆరోపణలు, మేము చెప్పింది నూటికి నూరుశాతం వాస్తవాలని నిరూపితమైంది . కనుక కేంద్ర ప్రభుత్వం పంపిన 14,15 వ ఆర్థిక సంఘాల ద్వారా మరియు ఉపాధి హామీ పథకం ద్వారా మా గ్రామ పంచాయతీలకు వచ్చిన వేల కోట్ల రూపాయల నిధులను దొంగిలించి, దారి మళ్ళించడానికి కారకులైన పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు

చెందిన రాష్ట్ర స్థాయి అధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులను కఠినంగా శిక్షించాలని, మరో సారి ఈ తప్పు ఎవరూ చెయ్యకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు రాష్ట్ర సర్పంచ్ ల సంఘాలు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మా గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15వ ఆర్థిక సంఘాల నిధులు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దొంగిలించి, దారి మళ్లించిన 8629 కోట్ల రూపాయలను, ఉపాధి హామీ పథకానికి చెందిన వేల కోట్ల రూపాయల నిధులను కూడా తక్షణమే మా గ్రామ పంచాయతీలకు విడుదల చేయవలసినదిగా పవన్ కళ్యాణ్ కి మా పంచాయితీరాజ్ ఛాంబర్,సర్పంచుల సంఘాల రాష్ట్ర కమిటి నాయకులు కోరుతున్నామని అన్నారు.

శ్రీ పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవములు

ఆరిలోవ, జూన్ 23, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 13వ వార్డు, రామకృష్ణాపురం లో వెలసిన పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవములు ఆదివారం తెల్లవారు జాము నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరపాక కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం అమ్మవారి పండుగకు భక్తులు యావన్మంది విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు కోరారు.

తాగిన మైకంలో స్కూటీని
ఢీ కొట్టిన బొలెరో డ్రైవర్

తప్పిన పెను ప్రమాదం

చోడవరం, జూన్ 23, మేజర్‌న్యూస్: చోడవరం, అనకాపల్లి ప్రధాన రహదారి గజపతినగరం జంక్షన్ లో ఆదివారం సాయంత్రం పెను ప్రమాదం తప్పింది. చోడవరం నుండి గోవాడ వైపు వస్తున్న బొలెరో వాహనం డ్రైవర్ తాగిన మైకంలో వాహనం నడుపుతూ ఆగి ఉన్న స్కూటీని ఢీ కొట్టాడు. దీంతో స్కూటీపై కూర్చుని ఉన్న అంబేరుపురం గ్రామానికి చెందిన మజ్జి వెంకటరమణ వాహనంతో సహా రోడ్డుపై కిందపడ్డాడు. దీంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న ఎస్. ఐ, డి .శేఖరం స్పందించి ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి, గాయపడిన వెంకటరమణను పోలీస్ సిబ్బందిచే హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు.

భక్తులతో కిక్కిరిసిన
నూకాంబిక దేవస్థానం



అనకాపల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఇలివేల్పు అనకాపల్లిలోని గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. బాలలాయంలోని అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించిన
స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు

నర్సీపట్నం అర్బన్, జూన్ 23, మేజర్‌న్యూస్: ఇటీవల నర్సీపట్నం శాసనసభ్యులుగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్టీ అధిష్టానం ఉన్నతమైన స్థానాన్ని కల్పించి అత్యున్నతమైన సింహాసనంపై స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టి నందుకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులతో కలిసి విజ యవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. తనయుడు విజయ్ కుటుంబం. రాజేష్ బాబు కుటుంబం బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జులై 10న కోర్కెల దినం విజయవంతం చేయండి

-మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పండి
-సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. కె. ఎస్. వి. కుమార్ పిలుపు

విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్: మూడవసారి అధికారంలో కి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయడానికి పూనుకుం టుందని, ఈ విధానాలకు అడ్డుకట్ట వేసేందుకు జూలై 10న (బుధవారం) "దేశవ్యాప్తంగా కోర్కెల దినం" విజయవంతం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్ వి కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ టౌన్షిప్‌లో జరిగిన జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేసే ఉత్తర్వులను ఇవ్వడానికి సిద్ధపడుతుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి తగిన కార్యాచర ణ రూపొందిస్తున్నది. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌ను యజమా నులకు ఉండటంవల్ల కార్మిక వర్గం తీవ్ర శ్రమదో పిడికి గురవుతుందన్నారు. తక్షణమే లేబర్ కోర్సు రద్దు చేయాలని, ప్రైవేటీక రణను, జాతీయ నగదు బదిలీకరణ పథకం (నేషనల్ మోనిటైజేషన్ ఆఫ్ పైప్లైన్) లను ఆపాలనీ, కనీస వేతనాలు నెలకు రూ. 26 వేలు చొప్పున నిర్ణయించి అమ లు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రా క్టరును తొలగించినా కార్మికులను తొలగించరాదని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని, నూతన పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలని, స్కీమ్ కార్మికులు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనాలు చెల్లించాలని, వారికి కనీస వేతనం, పెన్షన్ లాంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, బిల్డింగు, ఆటో, ముఠా, తోపుడు బళ్ళు, కార్మికుల సమగ్ర చట్టం చేయాలని తదితర డిమాండ్లతో జూలై 10న దేశవ్యాప్తంగా కోర్కెల దినం జరపాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో మొత్తం కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని, తద్వారా మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక తెలియజేయా లన్నారు. ఎస్ జ్యోతిశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి మణి, బి